VISALAANDHRA Phone 5301 ఉదయం Regd. No. H 203

విశాలాంధ్ర

702717

సంపుటి 17, సంచిక 328] విజయవాడ 11—3—1968 సోమవారం [4 పేజీలు 12 పై.

"విశాలాంధ్ర" చందా వివరాలు

దిన వత్రిక 12 పైసలు, ఆదివారం సంచిక 15 పైసలు

	నగదు చందా		వీ.పి. చందా
సంవత్సరానికి	రు. 44-00	....	రు. 51-00
6 నెలలకు	రు. 22-00	....	రు. 25-00
3 నెలలకు	రు. 11-25	....	రు. 12-75
నెలకు	రు. 3-75	....	రు. 4-25

ప్రధానితో గుర్నాంసింగ్ చర్చలు

పంజాబ్ రాజకీయ ప్రతిష్టంభనపై

న్యూఢిల్లీ, మార్చి 10

పంజాబ్ విశ్వవిద్యాలయ విద్యార్థుల సమస్యపై నాయకులు శ్రీ గుర్నాంసింగ్ నేడు ప్రధానితోను యితర పక్ష నాయకులతోనూ పంజాబ్ పరిస్థితి చర్చించారు. ప్రస్తుత రాష్ట్రపతి పరిపాలనలో రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన పనికి వచ్చి అనంతరం మధ్యంతర ఎన్నికలు జరిపించడమే ఏకైక మార్గం అని ఆయన స్పష్టపరిచారు.

అమెరికా సైన్యంలో ఉధృత మౌతున్న యుద్ధ వ్యతిరేకత

పైలెట్లకు శిక్షణ యివ్వడానికి తిరస్కరించిన వైమానికాధికారి బర్తర్ఘ్. జైలుశిక్ష

సెలవు పైవెడుతున్న అమెరికా సైనికుని రాజకీయ శరణాగతి

టోరంటో (న్యూమెక్సికో) మార్చి 10

వియత్నామ్‌లో అమెరికా జరుపుతున్నది దురాక్రమణ యుద్ధమనీ అందుచే ఈ యుద్ధంలో తాము పాల్గొనదిలేదనే తిరుగుబాటు ధోరణి నేడు అమెరికా సైన్యంలో రాను రాను ఉధృతమౌతోంది. పైలెట్లకు విమాన శిక్షణ యివ్వడానికి నిరాకరించిన ఒక కెప్టెను అమెరికా యువ్వోన్మాదుల నిన్న యిక్కడ బర్తర్ఘ్‌పేరిట జైలులో పెట్టారు

యుద్ధరంగంనుండి సెలవుపై వస్తున్న అమెరికా సైనికుడు మార్గమధ్యంలో రాజకీయ శరణాగతి పొందడానికి అధికంగా ప్రయత్నిస్తున్నట్లు వార్తలు అందుతున్నాయి.

వియత్నాంయుద్ధంలో పాల్గొనడానికి ఉద్దేశించిన ఎమెరా పైలెటుగా శిక్షణయివ్వ నిరాకరించిన కెప్టెన్ డేవిడ్ నోయెడ్ అనే అమెరికన్ వైమానికుడికి నిన్నయిక్కడ ఒక సంవత్సరం కఠిన శిక్ష విధించబడింది

కెప్టెన్ నోయెడ్ వయస్సు 34 సంవత్సరాలు. అతణ్ణి సైనిక న్యాయస్థానం ముందు విచారించి, నేరం రుజువైందంటూ యీ శిక్ష విధించారు.

అతడి నేరము వైమానిక సైనికాధికారుల జాబితా నుంచి తొలగించడం. అతడి పే అండ్ అలవెన్సులూ లాగివేయడం.

'ఇది దురాక్రమణ యుద్ధం'

నేను నా దేశాన్ని రక్షించడానికి పోరాడడానికి సిద్ధం. కానీ నన్ను నమ్మకం ద్రోహిస్తోన్నేను విమానాలు యుద్ధానికి వ్యతిరేకించి వియత్నాంలో మనం జరుపుతున్నది దురాక్రమణ యుద్ధమని నా నమ్మకం అని కెప్టెన్ నోయెడ్ సైనిక న్యాయస్థానం ముందు సూటిగా చెప్పాడు.

ఫ్రాన్స్‌లో అమెరికా సైనికుని రాజకీయ శరణాగతి

పారిస్, మార్చి 9

ఫ్రాన్సులో రాజకీయాశ్రయం కోరిన ఒక అమెరికా సైనికుని విజ్ఞాపనను ప్రెంచి అధికారులు తిరస్కరించినట్లు నేడిక్కడ వెల్లడైంది. వియత్నాంలో అమెరికా జరుపుతున్న యుద్ధం తనకు ఇష్టంలేదు అతను అన్నాడు.

అయితే కొద్దిరోజులనాటి ఫ్రాన్సులో గడిపే అవకాశం మాత్రం అతనికి అధికారులు కల్పించారు తదుపరి అతనిని, అతని యూనిటును తిరిగి అప్పగిస్తారు.

ఎడ్వర్డ్ వాల్టర్ (25) అనే సైకోకు చెందిన ఈ సైనికుడు మ్యూనిచ్ నగరస్థావరం నుండి సెలవుపై తన ప్రదేశానికి వెళుతూ ఈ రాజకీయాశ్రయం కోరాడు.

పౌర హక్కుల బిల్లుకు ప్రతిఘటన

వాషింగ్టన్, మార్చి 8

అమెరికా ప్రతినిధుల సభలో ఆమోదించబడేముందు తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొంటున్న ఇక్కడి ఎరిశీలకులు భావిస్తున్నారు.

ఈ బిల్లును శుక్రవారంనాడు అమెరికా సెనెట్ 81-19 ఓటతో ఆమోదించింది.

అమెరికా ప్రజలందరికీ ఈ బిల్లు ఓటింగ్ హక్కును, ఏ విద్యాలయంలోనైనా ప్రవేశాన్ని ధృవీకరిస్తుంది. అమెరికా భారతీయులు రాజ్యాంగ హక్కులను ధృవీకరిస్తు ఈ బిల్లులో ఒక నిబంధన వుంది

అక్ష రూపాయల దావచేసే 96 తులాల నల్లమందును నిన్న ఉజ్జయినికి సమీపంలో పోలీసులు పట్టుకున్నారు. ఈ సందర్భంగా 3 గురు వ్యక్తులను అరెస్టు చేశారు.

యూరప్ ఆర్థిక కూటమి దేశాల సమావేశం

బ్రస్సెల్స్, మార్చి 9

యూరప్ ఆర్థిక కూటమికి చెందిన దేశాల విదేశాంగ మంత్రుల నేడిక్కడ సమావేశం జరిగి బ్రిటన్, ఐర్లాండు, నార్వే, డెన్మార్కులనూ తమ కూటమిలో చేర్చడానికి విషయాన్ని గురించి అధ్యయనం చేశారు

పశ్చిమజర్మనీ విదేశాంగమంత్రి రిహ్లెతో సమావేశం ప్రారంభమైంది.

తోటి నాటోగు కూటస్థ సభ్య దేశాలకు పశ్చిమ జర్మనీ సమావేశం విషయంలో తమ ప్రణాళికను గూర్చి ఆయన తెలియజేశారు వివరించారు

కూటమిలోని ఆరుదేశాల మధ్య ఒక్కటి వ్యాపార సంబంధాన్ని పెంపొందించడం గురించే గాక, మిగిలిన అతి ముఖ్యమైన విషయాలను గురించి కూడా ఒక తరహాగానూ వస్తుందని జరగాలని ఆయన రిహ్లెతో ప్రతిపాదించారు.

ఫిలిప్పీన్స్‌లో విమాన ప్రమాదం

మనీలా, మార్చి 9

మధ్య విసాయన్ ద్వీపంలోని అల్బాన్ రాష్ట్రంలో సముద్ర తీరంవద్ద నిన్న రాత్రి రహస్యంగా విమానం బయలుదేరడంతో 14 మంది ప్రయాణీకులు, విమాన సిబ్బంది తమ ప్రాణాలు కోల్పోయారు. విమానం కుప్పకూలి పేలిపోయి అక్కడ ఎత్తిన నేడిక్కడ చెప్పారు

వర్ధమాన దేశాల ముడి సరుకుల ఎగుమతికి దీర్ఘకాలిక ఒప్పందాలు

ఐరాస వాణిజ్యసభలో సోవియట్ దేశాల ప్రతిపాదన

న్యూఢిల్లీ, మార్చి 9

వర్ధమాన దేశాలు భవిష్యత్తులో ముడి సరుకుల ఎగుమతుల రాబడుల విషయంలో స్థిరత్వం పొందేందుకు తమ సంస్థ వర్ధమాన దేశాలకు సభ్య ప్రమాణమైన ముడిసరుకుల ఎగుమతుల విషయంలో దీర్ఘకాలిక ద్వైపాక్షిక ఒప్పందాలు ఏర్పడాలని సోవియట్ యూనియన్ సూచించింది. సోవియట్ ప్రతిపాదనలో ఇక్కడ జరుగుతున్న ఐరాస వాణిజ్య అభివృద్ధి సమావేశాలు ప్రతిపాదించిన ఒక ముఖ్యమైన తీర్మానంగా పేర్కొన్నారు ఆ విషయమై ఒప్పందాలను వారు అభ్యర్థించారు

ముడిసరుకుల విషయానికి సంబంధించిన ప్రపంచకమిటీలు సోవియట్ దేశాలు అనేక సూచనలూ తీర్మానాలను ప్రవేశపెట్టాయి.

ఈ దీర్ఘకాలిక ద్వైపాక్షిక ఒప్పందాలు మూడునుండి ఐదుసంవత్సరాలవరకు గానీ లేక అంతకన్నా హెచ్చుకాలంవరకునూ అమలుచేయాలని ఏర్పడగా తిరిగి పెరిగిన బడేవి అయితే ఈ విధమైన ఒప్పందం సమర్థనీయమే గనుక నిమిత్తం అందుకు సంబంధించిన ఎజెండాకి సాకారమవుతుంది ఉన్నదని ఆశిస్తున్నారు.

ముడిసరుకుల ధరలను సంబంధించిన విషయం అందుకు సంబంధించి ఎక్కువగా నిర్ణయించుకోవాలని సూచించిన తీర్మానం నమోదుకు సంబంధించినట్లు అంతర్జాతీయ ఒప్పందం అనేది పరిష్కరించుకు అవసరమైనంత దీర్ఘకాల ద్వైపాక్షిక ఒప్పందానికి కూడా అవకాశం ఉండేటట్లు తీర్మానం తెలియజేస్తుంది

ముడిసరుకులు ఉత్పత్తిచేసే దేశాలు, వాటిని దిగుమతి చేసుకోగల దేశాలు మధ్య వక్షత్య వాణిజ్య సంబంధాలకు అవకాశం కలిగించేందుకు ప్రయత్నాలు చర్యలు తీసుకోవాలని మరొక తీర్మానంలో వారు పేర్కొన్నారు.

పౌరసత్వం లేని 3141 మందికి తుస్థీకరణ పత్రాలు

కేప్‌టౌన్, మార్చి 9

ఏడేళ్ల పౌరసత్వంలేని 3141 మంది మరియు 2153 మంది భారతదేశంలో పుట్టిన వారని, 1983-87 సంవత్సరాలలో వీరందరికి తుస్థీకరణ పత్రాలు యివ్వబడ్డాయనీ పార్లమెంటులో ప్రధాన మంత్రి చెప్పారు

కృష్ణా జిల్లా రచయితల ద్వితీయ మహాసభ

శ్రీ కొండా లక్ష్మణ్‌చే సావనీర్ ఆవిష్కరణ

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, మార్చి 10

నేడు ఇక్కడ రామమోహన్ గ్రంథాలయంలో కృష్ణాజిల్లా తెలుగు రచయితల ద్వితీయ మహాసభ ప్రారంభమైంది

సభకు డాక్టర్ తలారిపాటి అధ్యక్షత వహించారు సభకు 150 మంది ప్రతినిధులు హాజరయ్యారు.

ఎగ్జిబిషన్ "సావనీర్"ను రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కొండా లక్ష్మణ్ ఆవిష్కరించారు.

కార్యవర్గ నివేదికను శ్రీ కొలాపరపల్లి వీరభద్రరావు (సంస్కృతి సాహితీ సమితి కార్యదర్శి) సమర్పించారు.

తొలుత శ్రీ చెరుకుపల్లి (సంస్కృతి సమితి సంయుక్త (అధ్యక్షులు) స్వాగతోపన్యాసమిచ్చారు.

శ్రీ కొండాలక్ష్మణ్ మాట్లాడుతూ, రచయితలు అవసరమైన రచనలు చేయకుండా ఉండడమే సమాజానికి మేలు అని అన్నారు. యువకులపై దిశ్చిహ్నం సాహిత్య ప్రభావాన్ని ప్రస్తావిస్తూ అందు ఆంధ్రోన్నత వ్యక్తి ఎదిగారు

తదుపరి శ్రీ తలారిపాటి మాట్లాడుతూ, ఎప్పుడు సమాజంలో వస్తున్న మార్పు శీఘ్రగతిలోనే కొనసాగుతుంటే రచయితలు సర్వోన్నతమైనవి అవుతుంటారన్నారు

ఇటీవల ఇక్కడ శ్రీ కొండాలక్ష్మణ్, తాను చూసిన ఒక అద్భుతమైన సినిమా దృశ్యాలను తొలగించాలని పోలీసు అధికారి ఆదేశిస్తే న్యాయస్థానం జోక్యంవల్ల ఆ అధికారి తన అవగాహనను వ్యక్తం చేశారని చెప్పుతూ అసత్యాన్ని నిర్మూలించే అవసరాలను వ్యక్తం చేశారు.

యంత్రాలను, తిండిగింజలను తరలించే అత్యవసరాన్ని విదేశాలనుండి దిగుమతి చేసుకోవలసివచ్చిన పారిశ్రామిక ఎదుగుదలనుండి దుర్గతి పనకు ఎట్టలేక, సంస్కృతి రాష్ట్రమే మన ఎగుమతిగా వ్యవహారానికి సంబంధించిన వాణిజ్య ఎదుగుదలను ఉన్నాయని అన్నారు

పౌరసత్వం లేని 3141 మందికి తుస్థీకరణ పత్రాలు

కేప్‌టౌన్, మార్చి 9

ఏడేళ్ల పౌరసత్వంలేని 3141 మంది మరియు 2153 మంది భారతదేశంలో పుట్టిన వారని, 1983-87 సంవత్సరాలలో వీరందరికి తుస్థీకరణ పత్రాలు యివ్వబడ్డాయనీ పార్లమెంటులో ప్రధాన మంత్రి చెప్పారు

ఆర్.టి.సి. పనివారి సంఘీభావం

500 భోజన పొట్లాలు, రు. 100 లు విరాళం

హైదరాబాదు, మార్చి 10

కనీసవేతనం తరహా డిమాండ్ సాధనకై పోరాటంసాగిస్తూన్న హైదరాబాద్ పట్టణాన్ని వ్యవసాయ కార్మికుల 'కూలి సంఘం' పట్ల ఆంధ్ర ప్రదేశ్ ఆర్.టి.సి ఉద్యోగుల యూనియన్ కార్యవర్గం తమ సంఘీభావాన్ని వ్యక్తపరుస్తూ యూనియన్ తరపున 100 రూపాయల విరాళాన్ని, 500 భోజనపొట్లాలను కూలీలకు అందజేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

అంతేకాక వ్యవసాయ కార్మికులను అందరూ తమ యూనియన్ కార్యకర్తలను కూడా ఎంతగానో విజ్ఞప్తి చేసి ఆ విషయాన్ని ప్రకటించారు (పరిశ్రమ వార్తలు 2 వ పేజీలో)

విశ్వవిద్యాలయ పరీక్షల బహిష్కరణ

తమ కోర్కెల సాధనకు మహారాష్ట్ర అధ్యాపకుల సదస్సు నిర్ణయం

నాగపూర్, మార్చి 10

వచ్చే విశ్వవిద్యాలయ పరీక్షలు లోపుగా తమ కోర్కెలు ఆమోదించబడకపోయినట్లయితే ఈ పరీక్షలను బహిష్కరించాలని నిన్నరాత్రి ఇక్కడ ముగిసిన మహారాష్ట్ర విశ్వవిద్యాలయ అధ్యాపకుల సదస్సు నిర్ణయించింది.

రెండు రోజులపాటు జరిగిన ఈ సదస్సుకు అధ్యక్షత వహించిన మహారాష్ట్ర ప్రాంతాలనుండి 31 మంది కాలేజీ ప్రతినిధులు హాజరయ్యారు. అయితే ఆంధ్ర ప్రాంత ప్రతినిధులు హాజరుకాలేకపోయారు

తమ కోర్కెలను గురించి తెలియజేసే ఒక పత్రాన్ని త్వరలో మహారాష్ట్ర ముఖ్యమంత్రికి విద్యామంత్రికి బొంబాయిలో సమర్పించాలని ఈ సదస్సు ఒకతీర్మానం చేసింది

అయితే తమ కోర్కెలు ఆమోదించబడకపోయినట్లయితే విశ్వవిద్యాలయ పరీక్షలను బహిష్కరించాలని మరొక తీర్మానం చేసింది.

రాష్ట్రంలోగల విశ్వవిద్యాలయ అధ్యాపకుల కోర్కెల గురించి ఒత్తిడి చేయుటకు సంబంధించి మహారాష్ట్ర కళాశాలల ఉపాధ్యాయుల సమాఖ్యను కోరుతూ సదస్సు మరొక తీర్మానం చేసింది

సోవియట్ సహకారంతో ఏడు ఆధునిక వ్యవసాయ క్షేత్రాలు: కేంద్ర ఆహార మంత్రి

పత్రికా గోష్ఠిలో వెల్లడి

గంగానగర్, మార్చి 10

మూరత్‌మోర్‌లోని ఆధునిక వ్యవసాయ క్షేత్రం వంటి క్షేత్రాలను మరో ఏడింటిని సోవియట్ సహకారంతో దేశంలో నెలకొల్పనున్నట్లు కేంద్ర ఆహార మంత్రి జగజీవన్‌రాం తెలియజేశారు.

ఆయన మూరత్‌మోర్ వ్యవసాయక్షేత్రాన్ని సందర్శించి, నిన్న రాత్రి జరిపిన పత్రికా గోష్ఠిలో పై అంశం తెలియజేశారు మూరత్‌మోర్ వ్యవసాయక్షేత్రం క్రింద సుమారు 30 వేల ఎకరాల భూమి వుంది ఆ క్షేత్రం అభివృద్ధి చెందుతున్నట్లు ఆయన తెలియజేశారు.

కేరళ తీరాలు, పశ్చిమబెంగాల్, హర్యానాలలో కొత్త వ్యవసాయ క్షేత్రాలు నెలకొల్పేందుకు సోవియట్ యూనియన్ సహాయాన్ని వాగ్దానం చేసినట్లు ఆయన చెప్పారు.

'ఎగుమతుల సహాయంలో మార్పులు వుండవు'

కేంద్ర వాణిజ్యమంత్రి ప్రకటన

మద్రాసు, మార్చి 10

నేడు గిండీలో జరుగుతున్న గుర్తింపు సంఘాలను చూస్తానికి ఎగుమతులకు సహాయం నిలిపివేయడంతో, వారిని అదుపులో పెట్టడానికి పోలీసులు పెద్దఎత్తున నేడిక్కడ చేరుకున్నారు

బొంబాయి, మార్చి 10

ఎగుమతులను ప్రోత్సహించడంలో సహాయం విషయంలో ఎటువంటి మార్పులు వుండవని కేంద్ర వాణిజ్యమంత్రి శ్రీ దినేష్ సింగ్ నేడిక్కడ ఒక ఎకటం చేశారు.

వియత్నాంకు మరో రెండు లక్షల సైన్యం?

వెస్టుమోర్‌లాండు అభ్యర్థన

న్యూయార్క్, మార్చి 10

అమెరికా అధ్యక్షుడు జాన్‌సన్ ఎదురైన పరిస్థితులలో అంతరంగిక దర్శనం తీసుకుంటూ ఉన్నారు. వియత్నాంకి అదనంగా 20 6000 మంది అమెరికా సైనికులను పంపాలని జనరల్ వెస్టుమోర్‌లాండ్ విజ్ఞప్తి చేసినట్లు నేడు వాషింగ్టన్ నుండి న్యూయార్క్ టైమ్సు తెలియజేసింది.

వియత్నాంలో పరిస్థితి దారులను ఎదుర్కోవడానికి అమెరికా సైనికులను 40 శాతం పెంచాలని వెస్టుమోర్‌లాండ్ చేసిన విజ్ఞప్తి మంత్రి వర్గానికి సంబంధించిన అనేక మంది రక్షణశాఖ పౌర అధికారులు విదేశాంగశాఖ సీనియర్ అధికారులు వ్యతిరేకిస్తున్నట్లు టైమ్స్ తెలియజేసింది

అమెరికా సైనికుల సంఖ్యను హెచ్చిస్తే, అందుకు అనుగుణంగా దక్షిణ వియత్నాంలో పౌరులు సంఖ్యనూ పెంచుకుంటే అందువల్ల అమెరికా సైనికులకు పై చేయి లభించవచ్చనీ వారు తెలియజేశారు

దక్షిణ వియత్నాంలోని ఉత్తర రాష్ట్రాలు తువాయేస్, క్వాంగ్‌ట్రీలలో తీవ్రపోరాటం జరగవచ్చునని, ఆ రాష్ట్రాలను ఉత్తర వియత్నాంలో భాగంగా కమ్యూనిస్టు వారు పరిగణిస్తున్నట్లు అమెరికా నేడు ఒక ఎకటా గోష్ఠిలో తెలియజేశారు.

న్యూఢిల్లీ, మార్చి 10

ఆంధ్రరాష్ట్రానికి పన్నుపంపిణీ అన్యాయం, కేటాయింపు పద్ధతి అన్యాయం అని పేర్కొంటూ కమిటీ చేసిన సిఫారసులపై ఆంధ్ర రాష్ట్రాల మధ్య భేదాభిప్రాయాలు ఏర్పడింది

కలకత్తాలో నాటు సారాయి ట్రాజిడీ గురి మృతి

కలకత్తా, మార్చి 9

గత రాత్రి పూట ప్రాంతంలో విషపూరితమైన సారాయి త్రాగి నలుగురు మరణించారు 4 గురు పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నారు పోలీసులు ఈ సారాయి తయారు చేసే వీరికోసం పోలీసులు దాడి చేశారు. ఈ వ్యాపారాన్ని నడిపిస్తున్న యిద్దరు మహిళలు ఆచూకీ ఇప్పటికీ తెలియలేదు.

"ఈద్ ముబారక్"

దేశం నలుమూలలా ఈ పండుగ సందర్భంగా ముస్లిం ప్రజల సామూహిక ప్రార్థనలు

న్యూఢిల్లీ, మార్చి 10

ఇస్లాం మతానుయాయులు పరమ పవిత్రంగా భావించే ఈ పండుగ పండుగను భారతదేశం నలుమూలలా ఘనంగా గొప్ప పేరుతో జరుపుకున్నారు. సామూహిక ప్రార్థనలు జరిపి, బంధుమిత్రులకు అభినందనలు చెప్పి మిత్రులకు 'ఈద్ ముబారక్' అంటూ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఢిల్లీలో వేలాది మందితో పండుగ సంబరాలు అమితోత్సాహంతో జరుపుకున్నారు. సామూహిక ప్రార్థనలు జరిపారు. సంతోషాన్ని పంచుకున్నారు.

కలకత్తాలో

కలకత్తాలో ఈద్ ప్రార్థనలు భారీ ఎత్తున జరిగాయి

ఒక పెద్ద సమావేశానికి రాష్ట్ర గవర్నర్ హాజరై, ఇస్లాం మానవతా దృక్పథాన్ని వ్యాప్తిలో ప్రసంగించారు

"ఫస్ట్ ఈవెనింగ్ ఇన్ స్కూల్స్" తరహా అవసరమైన చిత్రాల ప్రస్తావన కూడా వచ్చింది. వీటి బోధనకు "పాలమనుషులు" అనే చిత్రాన్ని ప్రేక్షకులు అదరించవలసిన మంత్రి తన విచారాన్ని వ్యక్తంచేశారు.

పాత్రికేయుల వేతన సంఘ సిఫారసుల అమలు

పత్రికా గోష్ఠిలో శ్రీ కొండా లక్ష్మణ్ వాగ్దానం

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, మార్చి 10

వేతనసంఘ సిఫారసులను పత్రికలు యథాతథంగా అమలు పరచకపోతే తప్పకుండా ఈ యాజమాన్యాలపై చర్యలు తీసుకుంటామని మంత్రి అన్నారు, పూర్వం నుండి సంతోషంగా అగుపడేటంతగా.

పత్రికా సంస్థలకు సాధారణంగా వాగ్దానాలు శ్రీ కొండా లక్ష్మణ్ ఎత్తిచూపి విలేకరులకు వాగ్దానం చేశారు.

వేతన సంఘ సిఫారసుల న్యాయస్థానాలకు కొట్టివేయడానికి అవకాశం పొందిన వేతనాలు తగిన పాలు పెట్టించే పక్షపాతి వేతనసంఘ సిఫారసులను అమలుపరచేటట్లు "ఆంధ్రజ్యోతి" 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' దినపత్రికలు పిట్టలా పుట్టుకు విలేకరులు మంత్రికి తెలియజేశారు.

విశాలాంధ్ర ప్రస్తావన

వేతనసంఘ సిఫారసులు అమలులో పెట్టేటట్లు తదుపరుకుకు ప్రకటించిన మొదటి పత్రిక విశాలాంధ్ర అని మంత్రి అన్నారు.

ఆంధ్రజనతలో పాత్రికేయుల తొలగింపు

"ఆంధ్రజనత"లో పాత్రికేయులు తొలగింపు ప్రస్తావన విశాలాంధ్ర విలేకరి తీసుకురాగా, ఏవో రాయబారాలు జరుపుకున్నాయి! తన వ్యక్తిగత విద్వత్తైన కేసు ఏదీలేక! మంత్రి అన్నారు.

వేతనసంఘ సిఫారసులు అమలుకు తగిన ఏమి చర్యలు చేపట్టనున్నదని మంత్రి ప్రశ్నించగా వర్తమానమైన వేతనాలు అమలు తొలగింపు పాత్రికేయులు డిమాండ్ చేయాలని విద్వత్తైన కేసులు వస్తేనే తాము చర్య తీసుకుంటామని మంత్రి అన్నారు.

ప్రజాస్వామ్యం ఈనాడు కోరుకోవలసిన మంత్రి యీసందర్భంలో తన అసంతృప్తిని వ్యక్తంచేశారు.

"ఫస్ట్ ఈవెనింగ్ ఇన్ స్కూల్స్" తరహా అవసరమైన చిత్రాల ప్రస్తావన కూడా వచ్చింది. వీటి బోధనకు "పాలమనుషులు" అనే చిత్రాన్ని ప్రేక్షకులు ఆదరించవలసిన మంత్రి తన విచారాన్ని వ్యక్తంచేశారు.

నాగార్జునసాగర్ విశేషాలు

ఈనెల 18 వ తేదీ నాగార్జునసాగర్ వద్దగల సమ్మేళనం ఏర్పాటుచేయనున్నట్లు మంత్రి అన్నారు.

ఒకవైపు ప్రజల మనుషుల మారిపోతుంటే ఈ విధంగా మారలేకపోయినట్లయితే తరతరాలలో తప్పకుండా తరతరాలవారు కర్మించి మాట్లాడుకుంటారని. ప్రతివారికి పనులతో విరామంలేక తప్పకుండా ఈ యాత్రను ఏర్పాటుచేయనున్నట్లు మంత్రి అన్నారు, పూర్వం నుండి సంతోషంగా అగుపడేటంతగా.

పర్యవసానాలకన్న నాగార్జునసాగర్ నాగార్జున నాగార్లు శ్రీశైలం ప్రాముఖ్యాన్ని తన ఇటీవల పర్యటన సందర్భంలో పరిశీలించారు యాత్రా కేంద్రంగా వృద్ధి చేస్తే మంచిదని అభిప్రాయపడ్డారు అని మంత్రి అన్నారు.

ఇదిముగా, నాగార్జున సాగర్‌లో నిర్మానుష్యంగా ఉన్న గృహాలను కూడ వినియోగించుకోవచ్చునని అన్నారు.

తర్వాత ఇలా విశాలాంధ్ర దినపత్రిక ప్రకటనలు వెలువడే "పీటీయుటీ" ఇంగ్లీషు దినపత్రిక 'ఎత్తిథ' పత్రిక వార పత్రిక ప్రస్తావనలూ వచ్చింది.

మార్చి 19: చలో హైద్రాబాద్:

ప్రదేశ్ శాసనసభ వద్దకు యావదాంధ్ర నుండి కూలిదండు జైత్రయాత్ర

విశాలాంధ్ర

1968, మార్చి 11 సోమవారం

పంజాబ్ లో ప్రతిష్టంభన

పంజాబ్ శాసనసభ స్పీకర్ శాసన సభను రెండు నెలల పాటు వాయిదా వేయడంతో అక్కడ రాజ్యాంగ ప్రతిష్టంభన ఏర్పడ్డది. స్పీకర్ తొందరపాటుచర్య ఈ ప్రతిష్టంభనకు కారణమైనట్లు కాంగ్రెసు నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారు

లోతుగా పరిశీలిస్తే, ఈ ప్రతిష్టంభనకు కారణం, కాంగ్రెసు పార్టీ ఆరాష్ట్రంలో అడుతున్న కపటనాటకంయొక్క దుష్చరిత మేఇది

పంజాబ్‌లో గిల్ మంత్రివర్గం ప్రస్తుతం అధికారంలో ఉంది. ఐక్య సంఘటన నుండి విడిపోయిన విశాలాంధ్ర గిల్ ఈ కీలుబొమ్మ మంత్రి వర్గంలో చేరకుండానే బైటనుండే, ఆ ప్రభుత్వాన్ని బలపరుస్తున్నది కాంగ్రెసుపార్టీ.

తన ఇష్టానుసారం నడిచేనే తమ తోడ్పాటు కొనసాగిస్తామంటూ, క్షణక్షణానికి గిల్‌ను బెదిరిస్తూ, నిజానికి రాష్ట్రంలో తెర వెనుక నుండి పరిపాలిస్తున్నది కాంగ్రెసుపార్టీ. ఇటి అసత్యపు పద్ధతులవల్లనే, పంజాబ్ రాజకీయాలు నేడు అతి కలుషితమై పోయినాయి. గిల్ మంత్రివర్గం అవినీతికి, ఆశ్రిత పక్షపాతానికి నిలయమైంది

పార్టీ ఫిరాయింపు ధోరణులతో కూడుకుని ఉన్న ఈ మంత్రి వర్గం తమను విపరీతమైన చిక్కులకు, బాధలకు అవమానాలకు గురిచేస్తున్నదని స్పీకర్ జోగీంద్రసింగ్‌మాన్ గవర్నరుకు స్వయంగా తెలియజేశారు.

అంతటితో ఊరుకోక, స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానాన్ని కూడా కాంగ్రెసుపార్టీ, గిల్ మంత్రివర్గం ప్రతిపాదించాయి

దాంతో స్పీకర్ రెండునెలలపాటు శాసనసభను వాయిదా వేశారు.

కేంద్రం ఈ సంక్షోభానికి మూలకారణాలను గ్రహించటానికి బదులు శాసనసభను గవర్నరుచే ప్రోరోగ్ చేయించాలని నిర్ణయించినట్లు తెలుస్తున్నది. ఈ చర్య ఫలితంగా రెండునెలల తర్వాత తిరిగి శాసనసభను గవర్నరు సమావేశ పరచవచ్చు. ఈలోగా పంజాబ్ కాంగ్రెసుపార్టీ నాయకులను మందలించి స్పీకరుపై తిరిగి అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించకుండా ఉండేటట్లుచేయాలని కేంద్రం ఎత్తుగడ,

ఈ చర్యద్వారా మరికొన్నిరోజులు ఈ ఆటకులలోంత గిల్ ప్రభుత్వాన్ని కాపాడవలెనని కాంగ్రెసు నాయకులు యత్నిస్తున్నారు,

కాని ఈ ఎత్తుగడలేవీ పంజాబ్ ప్రజానీకాన్ని మభ్యపరచ లేవు.

విశాలాంధ్ర గిల్. ఐక్యసంఘటన నుండి చీలిపోయిననాడే. మాజీ ముఖ్యమంత్రి గుర్నాంసింగ్ తన పదవికి రాజీనామా యిచ్చి రాష్ట్రంలో మధ్యంతర ఎన్నికలు, జరపవలసిందిగా గవర్నరుకు సలహా యిచ్చారు. అలాగే జరిగివుంటే పంజాబులో అసలీ ప్రతిష్టంభనే ఏర్పడేదికాదు.

ఇపుడు తిరిగి ఐక్యసంఘటన తరపున శ్రీ గుర్నాంసింగ్ అదే సూచన చేస్తున్నారు. రాష్ట్రపతిపాలన విధించి, ఆ పిమ్మట మధ్యంతర ఎన్నికలు జరిపించవలెనని అడొక్కటే పంజాబ్‌లో సుస్థిర ప్రభుత్వం ఏర్పడటానికి మార్గమని తెలియజేశారు.

కాని కాంగ్రెసు నాయకత్వం ఆ సూచనను నిరాదరణకోలేక శాసనసభను మాత్రం ప్రోరోగ్‌చేసి, గిల్ మంత్రివర్గాన్ని కొనసాగించాలని యోచిస్తున్నారు.

బెంగాల్‌లోనూ ఒకదశలో ఇలా త్రిశంకుస్వర్గంలో ఉండే మంత్రివర్గంతో పరిపాలించాలని కేంద్ర కాంగ్రెసు నాయకత్వం యత్నించింది. కాని ప్రజాతంత్ర శక్తుల ప్రతిఘటన ఫలితంగా ఆ ప్రయత్నాలు వమ్మైనాయి. బెంగాల్‌లో రాష్ట్రపతిపాలన విధించక తప్పలేదు, మధ్యంతర ఎన్నికలకు సన్నాహం చేయక తప్పటంలేదు

బెంగాల్‌లో విఫలమైన తంతు, పంజాబులోనూ విఫలంగాక తప్పదు. కాదూ కూడదని గిల్ మంత్రివర్గాన్నే, కేంద్రం కొనసాగించినట్లయితే తీవ్ర ప్రజాపతిఘటన తప్పదు

కీలుబొమ్మ ప్రభుత్వాలద్వారా పరిపాలించవలెననే కాంగ్రెసు నాయకత్వ దుష్టపథకం ఈ సంక్షోభాలకూ, ప్రతిష్టంభనకూ మూలం.

బెంగాల్, పంజాబ్, బీహార్ రాష్ట్రాలన్నిటా ఈ పథకాన్ని కాంగ్రెసు అమలుజరప యత్నించింది, బెంగాల్ ప్రజానీకం ఈ కుట్రను ఓడించారు ఇక పంజాబ్‌లోనూ, బీహార్‌లోనూ అదే జరుగనున్నది.

రైల్వే క్రాసింగ్ ప్రమాదాలు

నెల్లూరువద్ద టూరిస్టు బస్‌ను సర్కార్ ఎక్స్‌ప్రెస్ ఢీకొన్న ప్రమాదం అతిఘోరమైనది, అత్యంత విషాదమైనది. 13 మంది మరణించారు. బస్‌లోని అందరూ గాయపడ్డారు.

లెవెల్ క్రాసింగ్‌లవద్ద ప్రమాదాలపై లోగడ జరిగిన తీవ్రాందోళన ఫలితంగానే ప్రధాన రహదారులు పోయేచోట రైల్వే గేట్లకు ఇంటర్‌లాకింగ్ పద్ధతిని ప్రవేశపెట్టారు. గేట్లు మూసివేస్తేనేకాని రైలు పోకుండా తగు కట్టుదిట్టాలు చేయబడినట్లు రైల్వే అధికారులు ప్రకటిస్తూ వచ్చారు

అయితే అప్పయ్యగేటువద్ద ఇంటర్‌లాకింగ్ పద్ధతి అమర్చలేదా? అమర్చితే సర్కార్ ఎక్స్‌ప్రెస్ వెళ్లేసమయానికి గేట్లు ఎందుకు మూసివేయబడలేదు? సర్కార్ ఎక్స్‌ప్రెస్ వెళ్లేముందుగానే ఒక గూడ్సుబండి వెళ్లినట్లు, అప్పుడు గేట్లు మూసివేసినట్లు తెలుస్తోంది ఆటువంటప్పుడు సర్కార్ ఎక్స్‌ప్రెస్ కోసం గేటు ఎందుకు మూసివేయలేదు?

రైల్వే అధికారుల నిర్లక్ష్యం ప్రమత్తత ఇందులో స్పష్టంగా కనబడుతూంది దీనితోబాటు లారీలు, టూరిస్టు బస్‌ల రవాణాపై కూడా తగు అజమాయిషీ లేని పరిస్థితి కూడా వ్యోతకమౌతున్నది.

అందుచే ఈ ఘోర ప్రమాదంపై పూర్తి విచారణ జరిపి ఇక ముందైనా ఇటువంటి ఘటనల నివారణకు గుర్తు చర్యలుతీసుకోవాలి

ఈ దుస్సంఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు మాగాఢ సంతాపాన్ని తెలియ జేస్తున్నాం.

కెన్యాభారతీయులసమస్య

కెన్యా తూర్పు ఆఫ్రికాలో ఒక స్వతంత్ర దేశం. వైశాల్యం 2,24,960 చదరపుమైళ్ళు. జనాభా 90 లక్షలు. నాలుగున్నరసంవత్సరాలకు పూర్వం బ్రిటిష్ సామ్రాజ్య వాదుల నుండి స్వాతంత్ర్యంపొంది రిపబ్లిక్ అయింది. కెన్యాలో వివిధ తెగలకు చెందిన ఆఫ్రికన్ (నీగ్రో) ప్రజలు నివసిస్తూ వున్నారు. వీరితోపాటు 1,88 000 మంది ఆసియా వాసులుకూడా నివసిస్తూ వున్నారు. వీరిలో అనేక మంది బ్రిటిష్ పౌరసత్వాన్ని, 60 000 మంది కెన్యా పౌరసత్వాన్ని కలిగివున్నారు. మరి 6వేల మందికి భారతీయ పాస్‌పోర్టు ఉన్నవి.

స్వాతంత్ర్యం పొందిన వెంటనే కెన్యా ప్రభుత్వం ఇతర ఆసియులతో పాటు భారతీయులనుకూడా రెండు సంవత్సరాల లోపల కెన్యా పౌరసత్వాన్ని స్వీకరించాలని కోరింది

ఇటీవల కెన్యా ప్రభుత్వం ఒక మార్పు వలన వలసలను ప్రవేశపెట్టింది ఈ చట్టం ప్రకారం కెన్యా పౌరసత్వాన్ని స్వీకరించని వారు తమ తమ వృత్తులకు, వ్యాపారాలకు సంబంధించిన అనుమతి పత్రాలను ప్రభుత్వం నుండి పొందవలసి వుంది. అంతేగాక వీరు కొన్ని రకాల వృత్తులలో ప్రవేశించడానికి, కొన్ని ప్రదేశాలలో నివసించడానికి వీలు లేదు.

దీనివల్ల కెన్యా ప్రభుత్వం ఆఫ్రికన్ దురహంకారంతో భారతీయులను యితర ఆఫ్రికన్, ఆసియన్ జాతులనుండి వేరు చేయకూడదని తీర్మానించింది. కెన్యా దేశంలో ఎవరైతే కెన్యా స్వాతంత్ర్యాన్ని గుర్తించి, హర్షించారో, అట్టి వారికి ఏమివస్తూ సంబంధంలేదు. కాని కానివారైతే భారతీయులు కానివ్వండి. భారతీయేతరులు కానివ్వండి. వారందరు, బ్రిటిష్ పౌరసత్వం కలిగియుండి తుల ఆర్థిక దోపిడికి గురులవుతున్న విషయాన్ని ప్రజ ఒక్క భారతీయులూ గుర్తించడం ఇప్పటి వరకూ ద్వితీయ శ్రేణి వారిగానుంది.

జాతివారిగా పరిగణిస్తూ వచ్చారో వారికి మాత్రం ఈ సూత్రం వలన దెబ్బం గొడ్డలి పెట్టుగా తయారయింది.

అంతర్జాతీయ భారత ప్రభుత్వం. ప్రజలు కెన్యాలోని భారతీయులను అంతర్యం చేయాలనికాదు.

కెన్యాలోని భారతీయులవల్ల భారతప్రయోజనాలకి నష్టమేమీ దేశ వ్యవహారకం ఏమీ లేదు.

కెన్యాలోని భారతీయులను తమను పరిపాలించేవారిగాను, నయా వలసవాదులుగాను ఆఫ్రికనులు భావిస్తూ వుంటారు. కెన్యా భారతీయులు హృదయపూర్వకంగా ఆఫ్రికా ప్రజలతో సమైక్యమైపుచేతనసమస్య నముతంగా పరిష్కరించవలసుంది.

తూర్పు ఆఫ్రికాదేశాల (కెన్యా, ఉగండా, టాంగానికా మొ!) ప్రభుత్వాలలో ఉద్యోగస్థులుగా ప్రవేశించాలన్న మరొక అనుచితమైన పనికూడా చేస్తూవున్నారు. వారు కేవలం అనిశ్చిత దేశాలలో ప్రవేశించడానికి వీలుగా ఈదేశాలను మజిలీ ఉపయోగించుకుంటున్నారు.

తూర్పుఆఫ్రికా దేశాల్లోని భారతీయులు హక్కుల కోసం భారతప్రభుత్వం ఆ యా ప్రభుత్వాలతో వివాదానికి దిగకుండా భారతీయులకు సత్యేకహక్కులు చూస్తూను సర్వస్వతంత్ర ప్రభుత్వాలతో భారత ప్రభుత్వం వివాదపడాలని కోరడం అనుచితంగా వుంటుంది.

నూతనంగా ఆవిర్భవించిన ఆఫ్రికన్ ప్రభుత్వాలు ప్రజల సాంఘికాభివృద్ధి కొరకై తగిన చర్యలు తీసుకోవలసినదని ఆఫ్రికన్ ప్రజలు వలస పాలకులు చేతుల్లో అనుభవించిన బాధలను, ప్రస్తుతం ఆఫ్రికన్ దేశాల ఆర్థిక దోపిడికి గురులవుతున్న విషయాన్ని ప్రజ ఒక్క భారతీయులూ గుర్తించడం ఇప్పటి వరకూ ద్వితీయ శ్రేణి వారిగానుంది.

పై కారణాలవల్ల భారత ప్రభుత్వం కెన్యాభారతీయులను మాతృదేశం రావడాని. కల్పించిన సౌకర్యాలనుపయోగించుకుని భారతదేశం వచ్చే కెన్యాభారతీయులు తిరిగి ఇంగ్లాండుదేశం వెళ్లేందుకు సిద్ధమౌతున్నట్లుగా తెలియవస్తూంది.

కెన్యా వదలి వెళ్లేవారు తమవెంట కొంటున్న కానుకు, గృహోపకర వస్తువులను 10 వేల రూపాయల కిమ్మటయిన సరుకు మాత్రమే తన్ను లేకుండా వెంట తీసుకెళేందుకు కెన్యాప్రభుత్వం అనుమతించింది ఇంకను ఎవరూ అభ్యంతర చెప్పడానికి వీల్లేదు

బ్రిటిష్ పౌరులుగా నమోదైన భారతీయులకు, ఇతర ఆసియా జాతీయులకు బ్రిటిష్ ప్రభుత్వం స్వీకరించకుండా ఆస్తులుగుర్తింపు మాత్రం భారత ప్రభుత్వం తీవ్రంగా ప్రతిపాదించవలసివుంది

ఈ విషయంలో భారత ప్రభుత్వం ఎలాంటి మెతకతనం ప్రదర్శించరాదు

బ్రిటిష్ అనుమతి పత్రం ఉన్నవారు మాత్రమే బ్రిటన్‌లో ప్రవేశించే హక్కు వున్నట్లు భావించరాదు బ్రిటన్‌లో కాలగడపడం ద్వారా కెన్యాలోనూ, ఇతర ఆఫ్రికా దేశాలలోను స్థిరపడిన భారతీయులకు, ఇతర ఆసియన్లకు బ్రిటన్ లోగడ యిచ్చిన వాగ్దానాన్ని బ్రిటన్ యిప్పుడు త్రోసిపుచ్చుతున్నది. ఈ కారణంవల్ల బ్రిటన్‌లోని పెద్ద వర్గాలపైతం విసనకు వెలిబుచ్చుతున్న విషయం గమనార్హం.

కనుక బ్రిటన్ వెళ్లకుండా కేవలం నామాత్రపు వీసాలను తెలుపుచేసి తృప్తిపడక ఉచిత తీవ్రమైనదర్శనలను భారత ప్రభుత్వం సిద్ధపడాలి

(సెయిన్‌స్ట్రీమ్ మార్చి 2 సంపాదకీయం)

కూలిదండుపట్ల కార్మిక సంఘాల సంఘీభావం

ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘ విజ్ఞప్తి మేరకు జంటనగరాల్లోని ట్రేడ్ యూనియన్లు విరాళాలు ఇస్తున్నాయి, కొన్ని యూనియన్లు ఇవివరకే యిచ్చాయి.

ఆంధ్రప్రదేశ్ బ్యాంకు ఎంప్లాయీస్ ఫెడరేషన్ రు 50/॥ సెంట్రల్‌బ్యాంకు ఎంప్లాయీస్ యూనియన్ రు. 50/॥లు. మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ రు 50/॥లు ప్రభుత్వ ప్రెస్సు ఎంప్లాయీస్ యూనియన్ రు. 76/॥ విరాళాలు యిచ్చాయి.

నగరు విరాళాలు కాకుండా, అనేక యూనియన్లు కూలిదండు వాలంటీర్లకు భోజనం పాకెట్లు కూడా సేకరిస్తున్నాయి ప్రాంతీయాన్ని ఎంప్లాయీస్ యూనియన్, పారిశ్రామిక ప్రాంతంలోని చిన్న యూనియన్లు సుమారు 200 భోజన పాకెట్లు సమకూర్చాలని నిర్ణయం తీసుకొన్నారు.

ప్రజాస్వామిక యువజనసంఘం అనేక ప్రాంతాలు 100 పాకెట్లు, సుల్తాన్ బజార్ ప్రాంతంలోగ 100 పాకెట్లు సమకూర్చాలని నిర్ణయించుకున్నారు.

నిజాం ఎస్టేటునుండి తొలగింపబడ్డ ఉద్యోగులు సింగరేణి సంఘం ఉద్యోగులు 25 భోజన పాకెట్లు సేకరించాలని నిర్ణయించుకున్నారు.

నగరంలోని వివిధ ట్రేడ్ యూనియన్లు జరిపే ప్రయత్నాలలో సహకరించేందుకు పట్టణ ట్రేడ్ యూనియన్ కౌన్సిలు ఎట్టా తమ్యూనిస్టు సమితి వాలంటీర్లను ఏర్పాటు చేశాయి నిన్న వాలంటీర్ల సంయుక్త సమావేశం జరిగింది.

భారత కాందిశీకులు: బ్రిటన్ పీడన

రాజ్యసభలో సభ్యుల నిరసన

న్యూఢిల్లీ, మార్చి 7

పరిమైన పాస్ పోర్టులను కలిగి ఉన్న భారత కాందిశీకులు బ్రిటన్‌లో ప్రవేశించుటంగా వారిని బ్రిటన్ అధికారులు పీడించడంపట్ల నేడు రాజ్యసభలో పలువురు సభ్యులు తమ నిరసనను వ్యక్త పరిచారు.

విదేశాంగ స్టేట్ మంత్రి శ్రీ భగత్ కూడా తన విచారాన్ని వ్యక్తపరుస్తూ అర్థం నిలేసారులతో భారత కాందిశీకులను దాదాపు ఇబ్బంది కలించిన పద్ధతులు కొన్ని తన కందాయని తెలిపారు బ్రిటన్‌కు వెళ్ళవలసిన వారు బ్రిటన్ హైకమిషనర్‌చే తమ పాస్ పోర్టులను ఆమోదముద్ర వేయించుకోవలసిందని, తద్వారా ఈ పీడన తప్పుతుందనీ తలపా ఇవ్వటం జరిగిందని మంత్రిచెప్పారు.

భారత్ ఒక పాస్‌పోర్టు ఇస్తేపరువు అని తెల్లనివైతే తన్ను దాన్ని వదాలి చేయవలసిన మంత్రి సభకు చెప్పారు

31 మంది పనివారి తొలగింపు

హైదరాబాద్, మార్చి 9

"తైహిందు" అనే దినపత్రిక మేనేజిమెంటు వర్కర్లు పట్టనిపట్టుదలగా సమ్మెలో పాల్గొన్నారని సాకుతో 31 మందిని పదవులనుండి తొలగించింది. ఈ తొలగింపు ఆర్డర్లను తంతిద్వారావర్కర్లకు అందజేసింది

రాష్ట్ర కార్మికమంత్రి శ్రీ శాంతిలాల్ షా సభకు మేనేజ్‌మెంటుతో సంప్రదించడం జరిగిందని, ఇదేరాత్రి లేదా రేపు వర్కర్ల ప్రతినిధులతో మంత్రి సమావేశం అయ్యే అవకాశం వున్నట్లు తెలియవచ్చింది

సీపీ పులిపోయిందా విలువచేసే విదానాన్ని గురించి మహారాష్ట్ర ప్రభుత్వం ప్రమోగాలు సాగిస్తోందని బొంబాయి వార్త.

అస్తవ్యస్తంగా తయారైన పాఠశాల ఆరోగ్య పథకం

లోక్‌సభలో కమ్యూనిస్టు సభ్యులు శ్రీ వై. ఈశ్వరరెడ్డి నిశిత విమర్శ

న్యూఢిల్లీ, మార్చి 8

పాఠశాలలో విద్యార్థుల ఆరోగ్య పరిక్షలకు విద్యార్థులనుండి డబ్బు వసూలు చేస్తూ ఆపని తతంగాన్ని లోక్ సభలో కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ వై ఈశ్వరరెడ్డి ఈనెల 6వ తేదీన నిరసించారు.

ఈ విషయమై శ్రీ ఈశ్వరరెడ్డి ఆరోగ్య శాఖ మంత్రిని ప్రశ్నిస్తూ కేంద్ర పాలిత ప్రాంతాలలోని పాఠశాలల్లో ప్రస్తుతం అమలు జరుగుతున్న ఆరోగ్య పథకం అసంతృప్తిగా వున్నదనీ వాస్తవమేనా? అని నిగ్గదీశారు. ఈ విషయం వాస్తవమేనని ఆరోగ్యశాఖ సహాయమంత్రి డా॥ ఎస్. చంద్రశేఖర్ అంగీకరించారు.

దీనిపై శ్రీ ఈశ్వరరెడ్డి అనుబంధ ప్రశ్న వేస్తూ ఈ పాఠశాల ఆరోగ్య పథకాన్ని ప్రజారోగ్యపథకంలో భాగంగాచేసి ఆరోదన ఏర్పడినా వున్నదా? అని అడిగినదానికి మంత్రి సమాధానమిస్తూ అలాంటిపథకం ఆలోచనలో వున్నదన్నారు.

అయితే ఈ పథకం ఆరోగ్యపథకం అని వ్యక్తికి ప్రభుత్వం ఎలాంటి చర్యలు గైకొనబోయేదో వివరించవలసినదిగా శ్రీ ఈశ్వరరెడ్డి కోరారు.

దీనిపై మంత్రి ఒక ప్రకటనచేస్తూ వారకాలలో ఆరోగ్య పథకాలను ప్రజారోగ్య పథకాల్లో భాగంగాజేయాలని రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం సిఫారసు చేసిందన్నారు.

ఈవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనూ, ఆస్పత్రులలోనూ పనిచేసే సిబ్బంది అయా ప్రాంతాలలోని విద్యార్థుల ఆరోగ్య పరీక్షలకు బాధ్యులుగా వుండటం జరుగుతుందన్నారు.

పాఠశాల ఆరోగ్యానికి సంబంధించిన జాతీయ మండలి సిఫారసు చేసిన విధంగా రాష్ట్ర స్థాయిలో పాఠశాల ఆరోగ్యమండలిని ఏర్పాటుకై కేంద్రం రాష్ట్రాలను కోరిందన్నారు.

పాఠశాల ఆరోగ్య పథకాల విషయంలో వెనుకబడివున్న రాష్ట్రాల్లో ఈ పథకం పట్ల ఆసక్తి కల్గించి అమలుజరిపేలా చూడడానికై విద్యా, ఆరోగ్య మంత్రిత్వశాఖల ప్రతినిధులతోను, అనధికార ప్రతినిధులతోను, ఈ బృందాలను ఏర్పాటుచేయాలని జాతీయ పాఠశాల ఆరోగ్యమండలి చేసిన సిఫారసులను అమలుజరిపే ఆలోచన వుందన్నారు.

ఈ పాఠశాల ఆరోగ్యపథకాన్ని 4వ ప్రణాళికా కాలంలో కేంద్ర ప్రభుత్వ పథకంగా ప్రారంభించాలని ఈ జాతీయ మండలి సిఫారసు చేసిందనీ, ఇది ప్రభుత్వ పరిశీలనలో వుందని ఆయన అన్నారు.

భద్రతాదళాలకు రహస్య నాగాలకు మధ్య కాల్పులు

కోహిమా, మార్చి 10

ఇక్కడికి 45 మైళ్ల దూరంలోవున్న దాపోలో నాగా భద్రతా దళాలకు రహస్య నాగాలకు మధ్య నిన్న కాల్పులు జరిగినట్లు రహస్య నాగా సమ్మిళిత వర్గాలద్వారా తెలుస్తున్నది

• కొద్ది నిమిషాలుజరిగిన యీకాల్పుల్లో ఒక రహస్య నాగా మరణించాడు.

కెనడాలో ఆదాయంపన్ను 3 శాతం హెచ్చింపు

ఆట్టావా, మార్చి 7

వ్యక్తిగత ఆదాయంపన్ను, కంపెనీల ఆదాయంపన్ను 3 శాతం అదనంగా వసూలు విధిస్తూ కెనడా ఆర్థిక మంత్రి గతరాత్రి అధికార ప్రకటన గావించారు

రోడ్డురవాణా కార్పొరేషన్లకు రైల్వేల పెట్టుబడులు

న్యూఢిల్లీ, మార్చి 10

వివిధ రోడ్డురవాణా కార్పొరేషన్లలో రైల్వేలు సుమారు రు. 18.9కోట్లు పెట్టుబడి పెట్టాయి పై పెట్టుబడి మొత్తం వాటాపెట్టుబడులలో 20 శాతం నుండి 33 శాతం వరకు వుంటుంది

ఆంధ్రలో రు. 2.43 కోట్లు, గుజరాత్‌లో రు. 4.28 కోట్లు, బీహారులో రు.1.57 కోట్లు, కేరళలో రు. 1.25 కోట్లు, మహారాష్ట్రలో రు. 3.5 కోటు, మధ్య ప్రదేశ్‌లో రు. 1.98 కోట్లు, మైసూరులో రు. 2.95 కోట్లు, రాజస్థాన్‌లో రు 50 లక్షలు, ఒరిస్సాలో రు. 6 లక్షలు పెట్టాయి. రు. 28.93 లక్షలు. ఉత్తరబెంగాల్ ప్రభుత్వ రోడ్డురవాణా కార్పొరేషన్‌కు రు. 15 లక్షలు, సుందరవనాలు రోడ్డురవాణా కార్పొరేషన్‌కు రు 12.1 లక్షలు పెట్టుబడులు పెట్టింది.

పూనా వద్ద రోడ్డు రవాణా శిక్షణ కేంద్రం

న్యూఢిల్లీ, మార్చి 10

మహారాష్ట్రలోపూనావద్ద రోడ్డురవాణాపై కేంద్ర పరిశోధన, శిక్షణసంస్థ నెలకొల్పబడుతుంది.

పై సంస్థను మహారాష్ట్ర ప్రభుత్వం 76 ఎకరాల భూమిని బోనాలపద్ద మీరాలాలో యిచ్చింది. పై సంస్థను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రోడ్డు రవాణా సంస్థలు సంయుక్తంగా ఆర్థిక సహాయం చేస్తాయి. ఆ సంస్థకు సుమారు రు 50 లక్షలు పెట్టుబడి అవసరం అవుతుంది. ఈ సంస్థనిర్వహణకు ప్రతిసంవత్సరం అయ్యే రు. 10 లక్షల వ్యయాన్ని కేంద్ర ప్రభుత్వం భరిస్తుంది.

కచ్ మాజీ రాజు విచారప్రకటన

పాకిస్తాన్‌కు కచ్ ప్రాంతాలనుయిస్తున్నందుకు

న్యూఢిల్లీ, మార్చి 9

అంతర్జాతీయ ట్రిబ్యునల్ కచ్‌లోని కొన్ని ప్రాంతాలను పాకిస్తాన్‌కు ఇస్తూ ఇచ్చిన తీర్పుపై కచ్ మాజీరాజు శ్రీ మదన్ సింహజీ రాష్ట్రపతి డాక్టర్ జాకీర్‌హుసేన్‌కు విచారం వ్యక్తం చేశారు.

ఆఫ్రికా దేశభక్తుల ఉరిశిక్షలు నిలుపుకు డి మాండ్

పార్లమెంటు సభ్యులచే

న్యూఢిల్లీ, మార్చి 9

జాంబియాలో అనుసరిస్తున్న ఆఫ్రికా దేశభక్తులకు విధించిన ఉరిశిక్ష అమలును ఆపుచేయవలసిందిగా పార్లమెంటు సభ్యులు యూసుఫ్ కశీమాషమ్, కె. కె. నిస్సాది, బాడువా, జోతిర్మయి బాసు వేదవతి బాసువా, ఎ. ఎస్ నంబియార్ సభ్యులు నేడు బ్రిటిష్ హైకమిషనర్‌ను కలుసుకుని విజ్ఞప్తి చేశారు.

రోడీషియాలోని దౌర్జన్యహంకార ప్రభుత్వం ఆఫ్రికా దేశభక్తులను ఉరితీసిందుకు భారత ప్రజలు క్రోధాన్ని వ్యక్తంచేస్తున్నారని వారు తెలియజేశారు.

రొడీషియాపై చర్యలకు జాంబియా స్థావరం

బ్రిటన్‌కు జాంబియా విదేశాంగ మంత్రి వాగ్దానం

లుసాకా, (జాంబియా) మార్చి 9

దౌర్జన్యహంకార రొడీషియా ప్రభుత్వంతో తెగతెంపులు చేసుకుని, సైనిక దళ్యాలు పడడానికి బ్రిటన్ జాంబియా మూడాన్ని స్థావరంగా వినియోగించుకొనవచ్చునని దాలాకాలం క్రితం జాంబియా ప్రభుత్వం యిచ్చిన వాగ్దానాన్ని జాంబియా విదేశాంగమంత్రి రూబేన్‌కమూనా నేడు పునరుద్ఘాటించారు.

బ్రిటిష్‌వారి అభ్యంతరాన్ని త్రోసిపుచ్చి సాలిస్‌బరీలో ముగ్గురు ఆఫ్రికాదేశ భక్తులను ఉరితీసిన ఘటన పై బ్రిటిష్ ప్రధాని హెరాల్డ్ విల్సన్ జాంబియా అధ్యక్షుడు కెన్నెత్ కౌండాతో సంబంధాలు పెట్టుకుంటూనే వున్నారని అయన అనుమానపడ్డారు.

రొడీషియా సంక్షోభం అలాగే కొనసాగుతూంటే, తమ ఉత్తర దేశాలమధ్య సంబంధాలు విగడాలుతాయనుకూడా ఆయన తెలియజేశారు

చిత్రకళ పోటీలలో 14 వేలమంది పిల్లల ప్రవేశం

శంకర్స్‌వీక్లీ చే నిర్వహణ

న్యూఢిల్లీ, మార్చి 10

శంకర్స్ వీక్లీ నిర్వహిస్తున్న పిల్లల చిత్రకళ పోటీలలో సుమారు 14, 000 మంది పిల్లలు పాల్గొన్నారు.

పోటీ నిబంధనల ప్రకారం 10 - 16 సంవత్సరాల మధ్యపిల్లలు నాలుగుసంవత్సరాలలోపల్లి చిత్రాలనైనా పంపవచ్చును.

పోటీలో పాల్గొనే పిల్లలు తమచిత్రాలు పూర్తిగా రంగులుపూయడం, తుడిచివేయడం చిద్దడం చేస్తున్నారు, వీరిలో బాలపిల్లలు అడపిల్లలుకూడా వున్నారు.

విజయవాడ చుట్టుగుంట వద్ద కారు ప్రమాదం

ఒక పాపకు గాయాలు

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, మార్చి 10

విజయవాడలో చుట్టుగుంట ప్రాంతంలో మెయిన్ రోడ్డుమీద ఒక ప్రైవేటు కారు ప్రమాదంలో రాధావు 6 సంవత్సరాల మహమ్మదీయ బాలికకు తలపై గాయమైంది. ఆ బాలికను అదే కారులోవేసుకొని చికిత్సకై ఆస్పత్రికి తీసుకువెళ్లారు. విశాలాంధ్ర ఏజెంటు ఆప్రాంతానికి వెళ్ళి చూడగా రోడ్డుపై రక్తపు మరకలు కనిపించాయి. ఆ బాలిక పరిస్థితి ఎలా ఉన్నదీ తెలియదు.

ఆ బాలిక తన అక్కలతోకలసి రోడ్డుపై నడిచి వెడుతూండగా ప్రమాదం జరిగినట్లు అక్కడవున్నవారు చెబుతున్నారు.

కేంద్ర సైనోగ్రాఫర్ల గ్రేడ పునర్వ్యవస్థీకరణ

న్యూఢిల్లీ, మార్చి 10

కేంద్ర సైంటిఫిక్ సైనోగ్రాఫర్ ఉద్యోగాలను ప్రస్తుతంవున్న రెండు గ్రేడ్లకు బదులు, నాలుగు గ్రేడ్లుగా పునర్వ్యవస్థీకరించాలని నిర్ణయించింది

పోలీ మంత్రిత్వశాఖ పథకాన్ని కేంద్ర మంత్రివర్గం గురువారం ఆమోదించింది. మొదటి తరగతి సైనోగ్రాఫర్ల వేతనస్కేలును రు. 500 నుండి రు. 900 వరకు నిర్ణయించడ జరిగింది.

పై గ్రేడు క్రింద సైనోగ్రాఫర్ కార్యదర్శులు, సెక్షన్, అసిస్టెంట్ కార్యదర్శులు వస్తారు, మొదటి గ్రేడు రు. 351 నుండి రు. 770, రెండవ గ్రేడు సైనోగ్రాఫర్లకు రు 210 నుండి రు. 531 వరకు, మూడవ గ్రేడు రు. 130 నుండి రు. 280 వరకు నిర్ణయించబడ్డాయి

సభలు-సమావేశాలు

మార్చి 12 వ తేదీన ఉదయం 1 గంటకు హైదరాబాదు కమ్యూనిస్టు సమితి కార్యాలయం హైదరాబాదులో జరుగుతుంది.

కృష్ణాజిల్లా కార్యకర్తల శ్రీ దారపు నాగేశ్వరరావు కేంద్ర వార్డి మహాసభ ఏర్పాటు అయినట్లు తెలియజేస్తారు.



కూలిదండు... ...రథం కదిలింది!

తరతరాలుగా గ్రామీణ ప్రాంతాలలో అట్టడుగున పడి ఆర్థికంగా, సాంఘికంగా దోచుకోబడుతున్న వ్యవసాయ కార్మిక వర్గంలో నేడు ఇదివరకెన్నడూ లేనంత చైతన్యం, పోరాటదీక్ష వ్యక్తమవుతున్నాయి రెండు దశాబ్దాల కాంగ్రెస్‌పాలన తమ భూమి సమస్యను భుక్తి సమస్యను, వసతి సమస్యను పరిష్కరించలేకపోయిందన్న తీవ్ర అసంతృప్తి, ఆగ్రహం వారిలో పెల్లుబుకుతోంది ఈ దోపిడీని తామిక సహించేదిలేదని బాటడాకి వారు కదివిని ఎదుగని పద్ధతిలో రాజధాని నగరంలో ప్రదర్శన జరపడానికి వస్తున్నారు.

తెలంగాణాజిల్లాలంతటా కూలిదండు రథం కదిలింది. గ్రామగ్రామాన "చలో హైదరాబాద్" నినాదం మారుమ్రోగుతోంది.

కరీంనగర్ జిల్లా నుండి 500 మంది

కూలిదండు గురించి కరీంనగర్ జిల్లా అంతటా ఉత్సాహకారక వాతావరణం ఏర్పడుతూవుంది. ఎక్కడికక్కడికి వ్యవసాయ కూలీలు తమంతట తామే ఈ మహాయాత్రలో పాల్గొని విజయవంతం చేయుటకు సర్వసన్నాహాలు చేస్తున్నారు. జిల్లా మొత్తంమీదనుండి 500 మంది ఈ దండుయాత్రలో పాల్గొనేందుకు సిద్ధమౌతున్నారు. కరీంనగర్ తాలూకా నుండి 200 మంది, హుజూరాబాద్ తాలూకా నుండి 50 మంది, సిరిసిల్ల తాలూకా నుండి 100 మంది ఈ మహాయాత్రలో పాల్గొంటారు.

ఈ జిల్లానుండి యీ యాత్రలో పాల్గొనేవారంతా ప్రత్యేక బస్సులో 18వ తారీఖు కల్లా హైదరాబాదు చేరుకుంటారు.

ఈ రోజు 30 దళాలు జిల్లా అంతటా కూలిదండు ప్రాముఖ్యాన్నిగురించి విస్తృత ప్రచారం సాగిస్తాయి

కళ్యాణదుర్గం తాలూకా నుండి ప్రత్యేక బస్సు

అనంతపురంజిల్లా కళ్యాణదుర్గం తాలూకా బెస్తవల్లి జంబుగుంపల గ్రామాల నుండి మార్చి 19 వ తేదీ జరగబోయే కూలిదండు యాత్రకు ఒక బస్సు బయలుదేరి వస్తూ

శ్రీ మురార్జీచే సెక్యూరిటీ పేపర్ మిల్లుకు ప్రారంభోత్సవం

హోషంగాబాద్, (మధ్య ప్రదేశ్) మార్చి 9

కరెన్సీ బ్యాంక్ నోట్లకు అవసరమైన ప్రత్యేక రకం కాగితాన్ని తయారుచేసే మిల్లుకు ఉపప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్ నేడిక్కడ ప్రారంభోత్సవం చేశారు. ఈ మిల్లు సాలీనా 28 వేల టన్నుల కాగితాన్ని తయారు చేస్తుంది.

ఒక బ్రిటిషుసంస్థ సహకారంతో రు 12 కోట్ల పెట్టుబడితో ఈమిల్లు నెలకొల్పబడింది. ఈ సెక్యూరిటీ పేపర్ మిల్లు ఉత్పత్తి ప్రారంభించిన పక్షంలో భారతదేశానికి రు 35 కోట్ల విదేశీమారక ద్రవ్యం ఆదా అవుతుంది.

భోపాల్‌కు 45 మైళ్ళ దూరంలో హోషంగాబాద్ వున్నది.

ఈ సందర్భంగా శ్రీ మురార్జీదేశాయ్ ప్రసంగిస్తూ, గత 20 సంవత్సరాల్లో ఆర్థిక పురోభివృద్ధి వైపుకు చేసిన ప్రయత్నాలు భవిష్యత్తులో దేశం శీఘ్రగతిన పురోగమించగల స్థితిలో వుందాయని అన్నారు

దేశంలో నెలకొనివున్న నిరాశా పూరిత వాతావరణాన్ని తగిన వ్యవధిలో అధిగమించగలమన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

దేశ ఆర్థిక పరిస్థితిలో స్వయం సమృద్ధి సాధనకు ప్రభుత్వం గట్టిగా ప్రయత్నిస్తున్నదని చెప్పారు.

ఈ విషయమై తీసుకున్న చర్యల్లో ఈ మిలుకు నెలకొల్పడం ఒకటి అని ఉపప్రధాని చెప్పారు. దిగుమతుల వ్యయం తగ్గడంకు ఇది సహాయపడగలదని, స్వయం సమృద్ధి దిశలో ఇది ఒక మైలు రాయి కాగలదని అన్నారు.

సాంకేతిక సహాయాన్ని, విదేశీమారక ద్రవ్య అవసరాలను అందజేసేందుకు ఆయన బ్రిటిషు ప్రభుత్వానికి కృతజ్ఞతలను తెలిపారు.

ఈ పేపరుమిల్లు బ్రిటన్-భారత్‌ల సహకారానికి అత్యంత ప్రధానమైన తార్కాణ మని భారత్‌లోని బ్రిటిషు హైకమిషనర్ జాన్ ప్రిఫ్ చెప్పారు.

ఢిల్లీ అఖిలపక్ష సభ ఖండన

స్మిత్ ప్రభుత్వ దురాగతాలకు

న్యూఢిల్లీ, మార్చి 9

గత బుధవారంనాడు సాలిస్‌బరీలో ముగ్గురు ఆఫ్రికన్ దేశభక్తులను ఉరితీసిన శ్వేతజాతి మైనారిటీ ప్రభుత్వ దుర్మార్గ నేరానికిగాను ఒక బహిరంగ సభలో వివిధ రాజకీయ పార్టీలు, ట్రేడ్ యూనియన్‌ల విద్యార్థి, మహిళా, సామాజిక సంస్థల ప్రతినిధులు తీవ్రంగా ఖండించారు.

ఆఫ్రికన్ మృతవీరులకు లోక్‌సభ డిప్యూటీ స్పీకర్ శ్రీ ఆర్. కె. ఖాడిల్కర్, ఆచార్య కృపలాని, బి. కె. గుప్తనాథ్, పార్లమెంటు సభ్యులు ప్రొఫెసర్ హిరేన్ ముఖర్జీ (కమ్యూ), హేమ్‌బారువా (ఎ. ఎస్. పి.)లు, ఆఫ్రికన్ జాతీయ కాంగ్రెస్ ప్రధాన ప్రతినిధి శ్రీ ఆల్బర్ట్ ఎస్‌జీలు శ్రద్ధాంజలి ఘటించారు.

భారత - ఆఫ్రికా సంఘీభావ సంస్థ ఏర్పాటు చేసిన బహిరంగసభకు శ్రీ ఖాడిల్కర్ అధ్యక్షత వహించారు.

ఆఫ్రికన్ మృతవీరులకు తోహర్పర్చిస్తూ ఉపరాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి సందేశాలు పంపారు.

స్మిత్ చట్ట విరుద్ధ ప్రభుత్వం మనదాన్ని చూస్తూవుండటాన్ని కొనసాగించక, ఒక మనిషికి ఒక ఓటు ప్రాతిపదికగా స్వేచ్ఛాయుతమైన ప్రజాతంత్ర ప్రభుత్వాన్ని నెలకొల్పేందుకు తక్షణం చర్యలు తీసుకొనవలసిందిగాను, అవసరమైతే బలప్రయోగాన్ని సైతం వినియోగించాలని ఐ.రా.స సభ్యదేశాలను కోరుతూ తీర్మానించింది.

దక్షిణ రొడీషియా పాలనకు చట్టబద్ధంగా బాధ్యురాలైన బ్రిటిష్ ప్రభుత్వం సకాలంలో జోక్యంచేసుకుని ఉరితీతలు అమలు జరగకుండా చేయడంలో వివరమైనందుకు పరిహారాన్ని వ్యక్తంచేస్తూ రొడీషియా హైకోర్టు న్యాయమూర్తుల న్యాయ విరుద్ధ చర్యను ఖండిస్తూ తీర్మానించింది.

భారత న్యాయమూర్తుల కమిషన్ విమర్శ

ముగ్గురు ఆఫ్రికన్ దేశభక్తులను ఉరితీసిన రొడీషియా శ్వేతజాతి ప్రభుత్వచర్య అత్యంత అసహ్యకరమైనదని నేడు భారత న్యాయమూర్తుల కమిషన్ ప్రకటించింది.

స్మిత్ ప్రభుత్వ ఉత్తర్వులను బ్రిటిషు రాణి విలీనపేసిన అనంతరం వైతం వాటిని అమలు జరపడం రాజ్యాంగ సమ్మతమూ కాదూ ఎదిగైనపనికాదని ప్రకటించాడు.

స్మిత్ ప్రభుత్వంతో పాటు, ఆఫ్రికన్ జాతీయుల గతి క్షమిలో తెలిసి మాడా విన్న హాయంగా వున్న బ్రిటిషు ప్రభుత్వాన్ని కూడా నిందించవలసివుంటుంది. సాధ్యమైనన్ని మార్గాల ద్వారా త్వరితంగా స్మిత్ ప్రభుత్వాన్ని తొలగించాలని కోరింది.

పోప్‌పాల్ విజ్ఞప్తి

వాటికన్‌సిటీ, మార్చి 9

సోమవారంనాడు రొడీషియాలో ఉరితీయబడినవారి భావించి బయిన్న మరో ఆరుగురు ఆఫ్రికన్‌లపట్ల కఠినత్వం చూపవలసిందిగా పోప్‌పాల్ నేడు విజ్ఞప్తి చేశాడు.

గరంలో ముగ్గురిని ఉరితీయడంపట్ల పశ్చాత్తాపాన్ని వ్యక్తం చేశాడు

కాథలిక్‌లోని ఆర్చిబిషప్ ప్రాంసిస్ విలియం మార్కోల్‌కు టెలిగ్రాం ద్వారా పోప్ ఈ విషయాన్ని తెలిపాడు.

రొడీషియా న్యాయవాదుల కృషి

సోమవారంనాడు ఇక్కడ ఉరితీయబడినవన్న ఆరుగురు ఆఫ్రికన్ జాతీయుల ప్రాణాల రక్షణకు న్యాయవాదులు నేడు నిర్విరామంగా కృషిచేశారు.

ఆఫ్రికన్ జాతీయులు ఆరుగురిపట్ల క్షమాదానం ప్రకటించ వలసిందిగా ప్రభుత్వ పరిపాలనాధికారికి విజ్ఞప్తులు పంపారు.

మరణశిక్షకు విధించబడి జైళ్ళలో మగ్గుతున్న మరో 116 మంది ఆఫ్రికన్‌లపట్ల అయినా వయోపరిమితిగా రొడీషియా రాజ్యాంగ పునర్విహణ ఆరోపణపై ఎత్తివేయాలని విజ్ఞప్తి చేసింది.

భారత - కామనాంప్రకారంగా 11 30 మొదటి ముగ్గురికి. తమపరి ముగ్గురికి ఉరితీయడం ప్రారంభమౌతుందని తెలియవచ్చింది.

పంజాబ్ స్పీకర్‌తో రాజీకి యత్నాలు

చండీగఢ్ మార్చి 9

పంజాబ్ స్పీకర్ శ్రీ కోహ్లీందర్‌సింగ్ అధికార అకాలీ పార్టీ, కాంగ్రెస్ పార్టీల మధ్య రాజీ బేరాలను పాటియాలా మహారాజు ప్రారంభించినట్లు తెలియవచ్చింది

కాంగ్రెస్ శాసనసభ నాయకుడు రాధేశ్యామ్‌తోనూ ముఖ్యమంత్రి శ్రీ గిల్‌తోనూ విడి విడిగా ఈయన చర్చలు జరిపారు. కాని పరిస్థితిలో ఎప్పుడైనా మార్పు రాలేదు చర్చలు రేపుకూడా కొనసాగుతాయి

రాష్ట్రంలో రాజ్యాంగ ప్రతిష్టంభనను తొలగించే విషయమై శ్రీ గిల్, గవర్నర్‌తో నేడు సమాలోచనలు జరిపారు

బొంబాయి మున్సిపల్ సిబ్బంది సమ్మె విరమణ

బొంబాయి, మార్చి 9

గత 10 రోజులుగా 4 500 మంది బొంబాయి మున్సిపల్ కార్పొరేషన్‌కు సప్లాయి నబ్బాన్‌నేట్ ఉద్యోగులు జరుపుతున్న సమ్మె నేటి మధ్యాహ్నంవిరమించి వేయబడింది నబ్బాన్‌నేట్ స్టాఫ్ యూనియన్‌కు డిప్యూటీ మున్సిపల్ కమిషనర్‌కు మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం సమ్మె విరమణ జరిగింది.

ఈ ఒప్పందం ప్రకారం రు 85,290 ల మధ్యనున్న గుమాస్తాల గ్రేడును కార్మికుల దర్జాగా రు 320 వరకు పెంచాలి. వేతనాల స్కేళ్ళు కడుపుభత్యం తదితర డిమాండ్‌లను పరస్పర ఆమోదయోగ్యమైన మధ్యవర్తి తీర్పుకు నివేదించేందుకు అంగీకరించారు.

ఈ డిమాండ్‌లను మధ్యవర్తికి నివేదించిన నాటి నుండి మూడు మాసాలోపు తన అవార్డును ఇవ్వవలసిందిగా మధ్యవర్తిని కోరాయి.

ఈ అవార్డును ఏప్రిల్ 1 నుండి అమలులోనికి తీసుకవస్తారు.

కేంద్రం పై మైసూర్ ఆర్థిక మంత్రి దాడి

బెంగుళూరు, మార్చి 9

కేంద్ర ప్రభుత్వోద్యోగుల కడుపు భత్యాలను తరచుగా పెంచుతూ, రాష్ట్ర ప్రభుత్వాలపై పరోక్షంగా భారాన్ని పెంచుతున్నదని నేడు మైసూరు ఆర్థికమంత్రి కేంద్రాన్ని విమర్శించారు.

రాష్ట్ర వనరులతో సంబంధం లేకుండా ఏకపక్షంగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కడుపుభత్యాన్ని పెంచుతున్నందువల్ల రిజర్వు బ్యాంకులో రాష్ట్ర సమర్పాల ఓవర్‌డ్రాఫ్టులు పరిధులు చెల్లించే అప్పులు పెరిగిపోవడమే కాక, రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు తమ కడుపు భత్యాలపట్ల అసంతృప్తి ప్రకటిస్తున్నారని ఆయన అన్నాడు.

మైసూరు ప్రభుత్వ ఓవర్ డ్రాఫ్టు రు. 4 కోట్లకు పెరిగిపోయాయని ఇందుకు కేంద్రానిదే పూర్తి బాధ్యత అని 1968 69 సంవత్సర బడ్జెటులో పేర్కొనుగున్న చర్చ సందర్భంలో ఆయన రాష్ట్ర శాసనసభలో సమాధానం మిచ్చాడు.

రాష్ట్రం దివాలాతీసే స్థితిలో ఉన్నదని దానిపైన్న ప్రతిపక్షాల ఆరోపణను ఆయన ఖండిస్తూ గత పది సంవత్సరాలలో తలసరి ఆదాయం పెరిగిందని అన్నాడు

విస్కాన్. నీటి వనరుల ఎత్తకాల నుండి నుంచి ఆదాయమవుతుందని ఆయన అన్నారు.

రైల్వేలలో ప్రయాణ రాయితీలు

శిక్షణపొందే సభ్యులకు

న్యూఢిల్లీ, మార్చి 9

అనుమతులతోనూ, గుర్తింపుపొందిన శిక్షణ కేంద్రాలలో శిక్షణపొందే సభ్యులకూ, మంత్రసానులకూ రైల్వేలలో ప్రయాణరాయితీలు కల్పించాలని రైల్వేబోర్డు నిర్ణయించింది.

ఈ సౌకర్యం వెంటనే అమలులోకి వస్తుందనీ బోర్డు ప్రకటించింది

మూడవ తరగతి టికెట్టుతో రెండవ తరగతిలోనూ, రెండవ తరగతి టికెట్టుతో మొదటి తరగతిలో ప్రయాణించే సౌకర్యం వీరికి లభిస్తుంది.

ఉత్తరాదిన విస్తృత గోధుమ మండలం

కేంద్ర ఆహార మంత్రిత్వశాఖ సుముఖత

న్యూఢిల్లీ, మార్చి 9

పంజాబు హర్యానా, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలలో ఇతోధికంగా గోధుమపంట పండే అవకాశం ఉన్నందు వల్ల విస్తృత గోధుమ మండలాన్ని ఏర్పాటు చేసే ఉద్దేశంలో కేంద్ర ఆహార మంత్రిత్వ శాఖ ఉన్నది.

పైన వివరించిన రాష్ట్రాలతోపాటు ఈ మండలంలో ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్‌కూడా ఉంటాయి.

ఈ ఎత్తకంలోని భాగంగా కాన్పూర్, ఢిల్లీపట్టణాలలో చట్టబద్ధమైన రేషనింగ్‌ను రద్దుచేసి స్వేచ్ఛగా గోధుమను అమ్ముకునేందుకు అనుమతిస్తారు.

గోధుమ పండిన విస్తీర్ణం తదితర సమస్యలపై చర్చించేందుకు త్వరలో రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం ఈ నెల 16 వ తేదీన ఇక్కడ జరపేందుకు ఏర్పాటు జరిగాయి

ఈ పనిమీద పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర ముఖ్యమంత్రులూ, హర్యానా ఉత్తరప్రదేశ్, ఢిల్లీ గవర్నర్లు పాల్గొంటారు.

ఈ సమావేశం తరువాత ఏప్రిల్ మొదటి వారంలో దేశ ఆహార పరిస్థితిని పరిశీలించేందుకు అఖిలభారత సమస్య జరగుతుంది

గోధుమ ఎంత విస్తీర్ణంలో పండే అవకాశాన్ని దృష్ట్యా విస్తృత గోధుమ మండలం ఏర్పాటుకు ఉదారంగా వ్యవహరించాలని రాష్ట్రాలకు శ్రీ జగజీవన్‌రామ్ ఈ సమావేశంలో సూచిస్తారని తెలియవచ్చింది

జోర్డాన్-ఇజ్రాయిల్ సైన్యాలమధ్య ఘర్షణ

టెల్ అవీవ్ మార్చి 9

నేటి ఉదయం (తెల్లవారుజామున) జోర్డాన్ నదివెంట ఇజ్రాయిల్, జోర్డాన్ సైన్యాల పరస్పరం కాల్పులు జరుపుకున్నాయి.

ఈ వారంలోనే ఇది రెండవ ఘర్షణ. జోర్డాన్ నదిపాంతంలోవున్న అరబ్ పైనియల స్థావరాలపై ఇజ్రాయిల్ సైనికులు మొదట కాల్పులు జరుపగా జోర్డాన్ సైన్యాలు ప్రతి కాల్పులు జరిపాయి. కాగా జోర్డాన్ సైన్యాలే కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నాయని ఇజ్రాయిల్ అధికారి ఆరోపించాడు

మరోసారి పౌండు విలువ తగ్గింపు?

టోకియో, మార్చి 10

బ్రిటన్ మరియొకసారి పౌండు విలువ తగ్గిస్తుందనే వదంతులు ప్రచారంలో జపాన్ వ్యాపారస్థులలో వ్యాపించాయి ఈ విషయమై ఇక్కడి వ్యాపార సంస్థలు పేర్కొన్నాయి

భూటాన్ రాజు స్వదేశ పయనం

కలకత్తా మార్చి 9

భూటాన్‌రాజు జిగ్మే డోర్జి ఈ రోజు ఉదయం ఇక్కడ నుండి స్వదేశం వెళ్ళారు.

గత నాలుగు రోజులుగా మన దేశంలో పర్యటించిన భూటాన్ రాజు పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ అజయ్ ముఖర్జీతో సమావేశమయ్యారు. ఇరువురి మధ్య పరస్పర సహకారం పెంచుకునే విషయం చర్చించారు. ఇరువురి మధ్య ఉన్న స్నేహ సంబంధాలు యింకా పటిష్టపరచుకోవాలని ఆకాంక్షలను వ్యక్తంచేశారు.

బెంగాల్ కు 4 నెలల బడ్జెటు

ఈ నెల 13 న ఉపప్రధానిచే పార్లమెంటుకు సమర్పణ

కలకత్తా, మార్చి 9

ఈ నెల 13 వ తేదీన బెంగాల్ బడ్జెటును పార్లమెంటు ఆమోదానికి శ్రీ మురార్జీ దేశాయ్ ఉంచుతారని నేడు ఇక్కడి ప్రభుత్వ వర్గాల ద్వారా తెలియ వచ్చింది.

ఏప్రిల్ నుండి జూలైనెల వరకు బెంగాల్ ప్రభుత్వ ఖర్చుల మేరకు ఈ బడ్జెటు ప్రవేశపెట్ట బడుతుంది.

శ్రీ మురార్జీ బడ్జెటు ఉపన్యాసం హిందీలో ఉంటుంది. దీనిని ఇంగ్లీషులో అనువాదం చేస్తారు. కాని బెంగాలీ అనువాదం చేయబోరని ఇప్పటివరకు చేసిన నిర్ణయంవల్ల బోధపడుతుంది

బెంగాల్ ప్రభుత్వ ఆర్థికరంగపు చిందర వందరగును అదికారులు బడ్జెటు కాగితాలతో రేపు ఇక్కడినుండి న్యూఢిల్లీకి రైలుమీద్వారా బోగీలో బయలుదేరుతారు.

ఆర్థిక కమిషనర్ ఈ నెల 12 వ తేదీన ఢిల్లీకి వెళ్ళి 13 వ తేదీన పార్లమెంటు బడ్జెటు సమావేశంలో పాల్గొంటారు.

అఖిల భారత మద్యనిషేధ సదస్సు

ఈ నెల 12 నుండి

ఎర్రాడు, మార్చి 9

మూడు రోజులపాటు జరిగే అఖిల భారత మద్యనిషేధ సదస్సు ఇక్కడ వచ్చే సంగళవారం నుండి ప్రారంభమౌతుంది

ఈ సదస్సును మద్రాసు ముఖ్యమంత్రి ప్రారంభిస్తారు కేంద్ర ఆరోగ్య మంత్రి అధ్యక్షత వహిస్తారు

'అణ్వస్త్ర రక్షణ' జెనీవా ప్రతిపాదన

అమెరికా-సోవియట్ కుట్రగా చైనా చిత్రీకరణ

టోక్యో, మార్చి 9

అణ్వాయుధాలలేని దేశాలకు, అణ్వస్త్ర రక్షణను కలిగించాలన్న మూడు దేశాల జెనీవా ప్రతిపాదనను నేడు చైనా ప్రభుత్వం తిరస్కరించింది.

చైనాను వ్యతిరేకంగా అమెరికా, సోవియట్ యూనియన్ దేశాలు జరపబోతున్న విస్తృత ప్రయత్నంగా ఈ ప్రతిపాదనను చైనా చిత్రించింది

టోక్యోలో నేడు మీడియా చేసిన ఒక సరళమైన వార్తాసంస్థ ప్రకటన సోవియట్ అమెరికా, బ్రిటన్ ప్రతిపాదన విస్తృత ప్రజాస్వామ్యానికి చైనా వ్యతిరేకం సోవియట్ 'రిసిస్టెన్సు,' అమెరికా సామ్రాజ్యవాదులతో సహకరించగా కలిసి పోయినదానికి ప్రత్యక్ష ఉదాహరణ అని చితి చింది

అణ్వాయుధాలలేని ఏ దేశం మీదనైనా, అణ్వాయుధాలు కలిగివున్న దేశం దెబ్బతీయడంపలన దురాక్రమణకు దిగితే భద్రతామండలి వెంటనే తగు చర్యలు తీసుకోవడం మూడు దేశాల ప్రతిపాదనలో వుంది.

జెనీవాలో మార్చి 7 నప్రారంభమైన 17 దేశాల నిరాయుధీకరణ సంప్రదింపుల సమావేశంలో అమెరికా సామ్రాజ్యవాదులు, సోవియట్ రిసిస్టెన్సు కలిసి ఎంతోకాలంనుండి తయారుచేసుకున్న ఎత్తుగడను బయటపెట్టారని ఈ ఎత్తుగడ ఆరోపించింది

చైనాను వ్యతిరేకంగా బారక్ తదితర పాదుగుడేశాలను ప్రోత్సహించి చైనా చుట్టూ ఒక అణ్వస్త్ర గోడగును ఏర్పాటు చేయాలని

రాజస్థాన్ కాలువ ప్రాధాన్యత

ప్రతిపక్షనాయకుని ఉద్ఘాటన

జయపూర్, మార్చి 10

రాజస్థాన్ కాలువ ఎత్తకాన్ని బాగుపరిచి పూర్తిచేయాలని ప్రతిపక్ష నాయకుడు శ్రీ మహారావల్ లక్ష్మణ్ సింగ్ డిమాండు చేశారు

పాకిస్థాన్‌తో ఎనభైసంవత్సరాల క్రితమే కుదిరిన సింధూనదీ జలాల ఒప్పందం ప్రకారం ఈ కాలువకు కేటాయించిన ప్రాధాన్యత వుంది అని ఆయన చెప్పాడు. (యు.ఎన్ ఐ.)

శ్రీమతి గాంధి కోడలికి ఆపరేషన్

న్యూఢిల్లీ మార్చి 9

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి కోడలు సోనియాగాంధికి రేపు ఢిల్లీ వెల్లింగ్టన్ ఆసుపత్రిలో అపెండి సైటిస్ అనే ఉదరవ్యాధికి శస్త్రచికిత్స జరుగుతుంది.

సోనియా ఇటలీ యువతి. ఈమె గత మాసం 25 వ తేదీన శ్రీమతి గాంధి కుమారుడు రాజీవ్ వివాహం జరిపింది.

అమెరికా సామ్రాజ్యవాదం, సోవియట్ 'రిసిస్టెన్సు'లు ఎప్పటికంటే తీవ్రతరమవుతున్నాయని సదస్సు అభిప్రాయపడింది

బీహార్ శిఖండి ప్రభుత్వం

త్రోసివేతకు ఐక్య ప్రజా ఉద్యమం

రాష్ట్ర కమ్యూనిస్టు సమితి నిర్ణయం

పాట్నా, మార్చి 9

బీహార్‌లో కాంగ్రెస్ మద్దతుతో గద్దెనెక్కిన కోషిక్‌దళ్ ప్రభుత్వాన్ని కూలద్రోసి, మెజారిటీ ప్రజల విశ్వాసాన్ని పొందగల నూతన ప్రభుత్వాన్ని నెలకొల్పేందుకు సకల వామపక్ష, ప్రజాతంత్ర శక్తుల సహకారంతో విస్తృత పునాదిగల ఐక్యప్రజా ఉద్యమాన్ని నిర్వహించడానికి బీహార్ రాష్ట్ర కమ్యూనిస్టుసమితి నిశ్చయించింది

రెండురోజులపాటు జరిగే రాష్ట్ర సమితి సమావేశం నేడిక్కడ ప్రారంభమైంది. ఈ సమావేశం పై తీర్మానాన్ని చేసింది

కోషిక్‌దళ్ ప్రభుత్వం నైతికపతనం చెందినదని, రాజ్యాంగ విరుద్ధమైనదని ప్రజాస్వామ్య విరుద్ధమైనదని పేర్కొన్నది. ప్రభుత్వం ఏర్పడిన తొలి మాసంలోజరిగినే అధ్వాన్నంగా పరిపాలన సాగించిందని విమర్శించింది.

కచ్ అవార్డుకు విద్యార్థుల నిరసన

ఆమ్‌సార్, మార్చి 9

నేడు ఇక్కడ కచ్ అవార్డుకు నిరసనగా విద్యార్థులు తరగతులకు హాజరు కాలేదు.

తమనాత ఆ తీర్పును భారత ప్రభుత్వం ఆమోదించినందుకు నిరసనగా విద్యార్థులు ప్రదర్శన జరిపారు.

టర్కీలో 22 మంది విద్యార్థులమృతి

బస్సు అఘాతంలో పడగా

ఇస్తాంబుల్, మార్చి 9

టర్కీలో నిన్న జరిగిన ఒక బస్సు ప్రమాదంలో 22 మంది విద్యార్థులు చనిపోయారు మరో 22 మంది తీవ్రంగా గాయపడ్డారు

ఎక్కువ రాష్ట్రం ఆనవోరి నుండి విద్యార్థులను తీసుకువెళ్తున్న ఈ బస్సు రోడ్డు ప్రక్కనున్న అగాధంలో పడిపోయింది

అంకారా సైనిక కళాశాల నుండి ఈ విద్యార్థులు సెలవులకు ఇంట్లకు వెళుతున్నారు.

జనరల్ నెవిన్ భారత్ పర్యటన

ఈనెల 15 న

న్యూఢిల్లీ మార్చి 9

ఈ నెల 15 వ తేదీ బర్మా అధ్యక్షుడు జనరల్ నెవిన్. భారత ప్రధాని ఆహ్వానంపై సపరివారంగా ఇక్కడికి వస్తారని నేడు ఇక్కడ ఒక అధికార ప్రకటన వెలువడింది.

సింగపూర్, మార్చి 9

దూరప్రాచ్య ప్రాంతంలో పొడవైన పర్యటనకు జరిపేందుకు వెళ్ళిన భారత నౌకదళ "దత్పుర్" "సంజీత్" నేడిక్కడ వచ్చాయి

వీరికి రియర్ అడ్మిరల్ ఎస్ ఎన్ భోరి నాయకత్వం వహించారు.

ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం?

చీఫ్‌విప్ తహతహ

లక్నో, మార్చి 9

ఉత్తరప్రదేశ్‌లో రాష్ట్రపతి పాలనను ఎత్తివేస్తూ పార్లమెంటు ఓటువేసిన వెంటనే ఆ రాష్ట్రంలో తమ మంత్రివర్గం ఏర్పాటు చేయటానికి నిర్ణయించుకున్నామని ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ చీఫ్‌విప్ నేడిక్కడ తెల్పారు. తరువాతికి రాష్ట్రపతి పాలన సరళంగా సులభంగా మెజారిటీ ఉన్నదన్నా రాయన.

విధాయకదళ్ సమావేశం

ఇదా ఉండగా సంయుక్త విధాయకదళ్‌కు చెందిన కొన్ని శాసనసభ్యులు నాయకుడు నేడు కొద్ది సేపు సమావేశం జరిపి తమలోని అభిప్రాయభేదాలనుగూర్చి చర్చించారు. అయితే అభివృద్ధి జరిగినట్లేమీ కన్పించడం లేదని యు. ఎన్. ఐ తెల్పుతున్నది. వారు రేపు మరలా సమావేశం జరపనున్నారు.

నేడు సమావేశమైన ఎస్ ఎస్. పి పార్లమెంటరీబోర్డు, విధాయకదళ్ నాయకత్వం విషయంలో దూరంగావుంటాన్నిందిగా తమ సభ్యులకోరుతూ ఒక తీర్మానం చేసింది

మరలా విధాయకదళ్ ప్రభుత్వం ఏర్పడే పక్షంలో దళ్ అంగీకృత కార్యక్రమాన్ని అమలు ఎర్పాటుచేయాలని ఎస్. ఎస్ పి పట్టుపట్టి చేస్తుందని ఆ తీర్మానం తెలిపింది.

పుదుచ్చేరి స్పీకర్ పణ్ణుగం రాజీనామా

పుదుచ్చేరి, మార్చి 9

పుదుచ్చేరి శాసనసభ స్పీకర్ శ్రీ పి. పణ్ణుగం నేడిక్కడ తన పదవికి రాజీనామా చేశారు.

వచ్చే బడ్జెట్ సమావేశానికి ముందే కాంగ్రెస్ శాసనసభ్యుడి ఇక్కడ సమావేశమై స్పీకర్ పదవికి తన అభ్యర్థిని నిర్ణయిస్తుంది.

అయితే మాజీ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ అభిమానులూ, ముఖ్యమంత్రి పదవినుండి తప్పుకున్న శ్రీ మారిశర్‌కు ఈ పదవి లభ్యంకాకపోవచ్చు భావించబడుతున్నది

హనోయ్-కూబా శాస్త్ర-సాంకేతిక సహకారం:

ఒప్పందంపై సంతకాలు

టోక్యో, మార్చి 10

ఉత్తర వియత్నాం క్యూబాదేశాల మధ్య మరికొన్ని శాస్త్ర సాంకేతిక సహకార ఒప్పందం మీద నిన్న ఉభయదేశాలవారు సంతకాలు చేశారు.

ఈ సమాచారాన్ని ఉత్తరవియత్నాం వార్తా సంస్థ నిన్న ప్రకటించింది.

ఇదే సమయంలో పశ్చిమ జర్మనీలోపశ్చిమ బెర్లిన్ ప్రాంతపు కార్యకలాపాలు జరుగుతున్నాయని ఒక ఇంటర్వ్యూలో ప్రధాని విల్లీ బ్రాంట్ తెలిపారు. సోవియట్ రిసిస్టెన్సు, అమెరికా సామ్రాజ్యవాదం, సోవియట్ రిసిస్టెన్సుల నేడు కొద్ది సేపు సమావేశం జరిపి తమలోని అభిప్రాయభేదాలనుగూర్చి చర్చించారు. అయితే అభివృద్ధి జరిగినట్లేమీ కన్పించడం లేదని యు. ఎన్. ఐ తెల్పుతున్నది. వారు రేపు మరలా సమావేశం జరపనున్నారు.

జపాన్ కమ్యూనిస్టుపార్టీపై గూఢచారిచర్యలు ఆరోపిస్తూ చౌ-ఎన్-లై అభాండాలు

జపాన్ కమ్యూనిస్టు నాయకుని తిరస్కృతి

టోక్యో, మార్చి 9

జపాన్ కమ్యూనిస్టుపార్టీ, చైనాలో గూఢచారి చర్యలు జరుపుతున్న దన్న చైనా ప్రధాని చౌ-ఎన్-లై ఆరోపణలను జపాన్ కమ్యూనిస్టుపార్టీ నేడు తిరస్కరించింది.

జపాన్ కమ్యూనిస్టుపార్టీ నాయకుడు కీసో కోయామా ఈ విషయమై నే దీన్ని ప్రకటన చేశారు.

గత బుధవారంనాడు పెకింగ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఒక ఇంటర్వ్యూలో ప్రధాని చౌ ఎన్ లై. అమెరికా సామ్రాజ్యవాదం, సోవియట్ రిసిస్టెన్సుల నేడు కొద్ది సేపు సమావేశం జరిపి తమలోని అభిప్రాయభేదాలనుగూర్చి చర్చించారు. అయితే అభివృద్ధి జరిగినట్లేమీ కన్పించడం లేదని యు. ఎన్. ఐ తెల్పుతున్నది. వారు రేపు మరలా సమావేశం జరపనున్నారు.

నేడు సమావేశమైన ఎస్ ఎస్. పి పార్లమెంటరీబోర్డు, విధాయకదళ్ నాయకత్వం విషయంలో దూరంగావుంటాన్నిందిగా తమ సభ్యులకోరుతూ ఒక తీర్మానం చేసింది

మరలా విధాయకదళ్ ప్రభుత్వం ఏర్పడే పక్షంలో దళ్ అంగీకృత కార్యక్రమాన్ని అమలు ఎర్పాటుచేయాలని ఎస్. ఎస్ పి పట్టుపట్టి చేస్తుందని ఆ తీర్మానం తెలిపింది.

ఫ్రెంచి సైనిక దళాధిపతి దుర్మరణం

ఘోర విమాన ప్రమాదంలో: మరో 18 మందికూడా మృతి

పెయింట్‌టెన్సన్ (రీయూనియన్‌ద్వీపాలు) మార్చి 10

ఫ్రెంచి సైనిక దళాధిపతి జనరల్ ఛార్లెస్‌విల్లీబెర్ నిన్న ఒక విమాన ప్రమాదంలో మరణించినట్లు నేడిక్కడ అధికారులు ప్రకటించారు ఆయన వయస్సు 60 సంవత్సరాలు

ఆయన ప్రయాణం చేస్తున్న విమానం ఇక్కడ విమానాశ్రయం నుండి బయలుదేరి పెంబర్ ప్రక్కనున్న కొండను గుద్దుకుని కూలిపోయింది.

విమానంలో ఆయనతోపాటు ఇంకా 18 మంది ప్రయాణీకులున్నారు. ఆయన భార్య, కూతురుతోనూ ఈ 18 మందికూడా మరణించినట్లు అధికారులు ప్రకటించారు.

విమాన శిథిలాలు విస్తృతప్రాంతంలో చెల్లా చెదురుగా పడివున్నట్లు అధికారులు తెలియజేశారు.

మరణించినవారిలో చాలామంది ఫ్రెంచి సైనికాధికారులని అధికారులు ప్రకటించారు అయితే వారి పేరుమాత్రం వెల్లడించలేదు

విమానంలోని ఎయిర్ హోస్టెస్ మాత్రం తీవ్రమైన గాయాలతో బ్రతికి బయటపడింది తమను హాస్పిటల్‌కు తీశారు.

జనరల్ ఎల్బీర్ స్వయంచాలకవిమానంలో ప్రయాణం. ఆయన 1961 లో సైనిక

విశాలాంధ్ర విలేకరి

విజయవాడ, మార్చి 10

"టెలిగ్రాఫ్ ఇంజనీరింగ్ కార్మికులకు తగిన సమాధానాలు, అవసరమైన మరిన్ని సమస్యలు పరిష్కారం చేయడంతప్పనిసరి కావడిస్తున్న అదికారులు ఇప్పటికైనా ఈ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే వారేవిధంగా తమ నిరసనతను ప్రదర్శించగలరని కార్మిక నాయకులు పేర్కొన్నారు.

పోస్టు, టెలిగ్రాఫ్, ట్రంక్స్ అధికారుల మధ్య ఉన్న అభిప్రాయ భేదాల మధ్య నలగాల్సివస్తే, ఈ చిన్న ఉద్యోగులు అనిగిపోతారు. శ్రీ వితంమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ 13 వ వార్షిక సమావేశాలకి ప్రారంభోత్సవం చేస్తూ ఎస్ డి ఓ టి శ్రీ పార్థసారథి లైన్ స్టాఫ్ తాగుకు మొదలైన దురలవాట్లకు గురి అవుతున్నారని ఆరోపించారు.

శ్రీ పరమ్‌మూర్తి విజయవాడ బ్రాంచి అధ్యక్షులు, రాష్ట్ర కార్యదర్శి శ్రీ జానకిరామ సర్కిల్ కార్యదర్శి; పోస్టల్ టెలిగ్రాఫ్ సమన్వయ కమిటీ కార్యదర్శి శ్రీ రామ్మూర్తి, లైన్ స్టాఫ్ కార్యదర్శి శ్రీ కోటేశ్వరరావు 3 వ తరగతి ఇంజనీరింగ్ కార్యదర్శి శ్రీ సూర్యారావు శ్రీ వెంకటేశ్వరరావులు ఉద్యోగుల ఇబ్బందులగూర్చి ప్రసంగించారు.

అందుకనుగుణ్యం ఆత్మనిందవద్ద అని కాదులు శ్రీయుతులు శర్మ (ఎస్ డి ఓ పి). నరసింహం (ఎ ఇ ట్రంక్స్) లు ప్రసంగిస్తూ సమావేశంలో వ్యక్తపరచబడ్డ ఉద్యోగుల ఇబ్బందు

రేడియో

మంగళవారం మార్చి 12
శక 1839 * ఫాల్గుణ 22

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉదయం 6.00 వందేమాతరం, భక్తి గీతం: 6.10 భక్తిరంజని: ముకుందమాల: 6.40 అం. వా: 6.45 సూక్తిముక్తావళి: 6.50 జనాదరణ: 6.55 విరామ సంగీతం: 7.00 తె. వా: 7.15 తె. లక్ష్మీనారాయణశాస్త్రి: వయోలిన్: 7.45 సంగీత శిక్షణ: (జూనియర్ క్లాసు): 8.00 అం. వా: 8.15 హిం. వా: 8.30 సమాప్తి.

మధ్యాహ్నం: 11.45 ఉన్నత పాఠశాలకు హై. రిలే: 12.05 ప్రసారము సూ ప్తి: 12.30 కార్మికుల కార్యక్రమము: హై. రిలే. 1.00 వనితావాణి. 1.30 అం. వా: 1.40 హిం. వా: 1.50 తె. వా: 2.00 వాతావరణ సూచన: 2.01 చిత్రతరంగిణి. 2.10 ఉన్నత పాఠశాలకు: హై. రిలే. 2.30 సమాప్తి.

సాయంత్రం: 5.55 స్థానిక ప్రకటనలు: 6.00 అం. వా: 6.05 ప్రాం. వా: 6.15 పురాణ కాలక్షేపము: (భగవతము నుండి): 6.30 చిత్రతరంగిణి: 7.00 తె. వా: 7.15 సంబరీయులు: 7.45 రేడియో వార్తాహారిణి: హై. రిలే. 8.00 లలిత సంగీతం: 8.15 వ్యక్తి సమష్టి ధర్మాలు: 8.30 ఢిల్లి నుండి 8.40 ప్రాదేశిక సుగం సంగీత: 8.50 ఈ రోజు పార్లమెంటు: 9.00 అం. వా: 9.15 ఢిల్లి నుండి రిలే: 9.30 సీతా కల్యాణం వారి కథ: 10.30 అం. వా: 10.35 జనగణమన - ప్రసార సమాప్తి

హైదరాబాద్ - (ఎ)

405.4 మీ. (740 కిలోసైకిళ్లు)

ఉదయం: 6.30 వందేమాతరం, మంగళ ధ్వని - కార్యక్రమవివరణ: 6.40 అం. వా: 6.45 భక్తిరంజని: 7.00 తె. వా: 7.15 విజయవాడ వలె: 7.45 సూక్తిముక్తావళి. 7.50 జనాదరణ: 8.00 అం. వా: 8.15 హిం. వా: 8.30 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11.45 ఉన్నతపాఠశాలకు: తెలుగు పాఠము 3 వ తరగతికి: 12.05 ప్రసార సమాప్తి

మధ్యాహ్నం: 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 వనితావాణి ఎ. రిలే: 1.30 అం. వా: 1.40 చిత్రసీమ: 1.50: తె. వా: 2.00 వాతావరణ సూచన. లలిత సంగీతం: 2.10 ప్రాథమికపాఠశాలకు ఇంగ్లీషుపాఠం 10 వ తరగతికి: 2.30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.55 స్థానిక ప్రకటనలు: 6.00 అం. వా: 6.05 ప్రాం. వా: 6.15 ప్రా. వా: (ఉర్దూ) హైదరాబాద్. కడపట మాత్రమే): 6.25 ముఖ్య ప్రకటనలు. 6.30 డ్రామాస్టుల రేడియోగోష్ఠి: 7.00 తె. వా: 7.15 తెలుగుబాట: 7.30 ప్రాచీన రాజనీతి విశారదులు: తిమ్మరుసు ప్రసంగం: 7.40 విరామ సంగీతం: 7.45 రేడియో వార్తా వాహిని: 8.00 మరు కోరిన వాటలు: 8.30 రేడియో న్యూస్‌రీల్ ఫీచర్ రిలే: 8.40 వాద్య గోష్ఠి: విలయ విద్వాంసులు: 8.50 ఈరోజు పార్లమెంటు: 9.00 అం. వా. 9.15 ఢిల్లి నుండి రిలే: 9.30 విజయవాడ వలె: 10.30 అం. వా: 10.35 హిం. వా: 10.45 వాతావరణ సూచన. జనగణమన - ప్రసార సమాప్తి.

కడప

333.3 మీ. (900 కిలోసై)

సాయం 5.55 నుండి రాత్రి 10.40 వరకు

విశాఖపట్నం

322.6 మీ. (930 కిలోసైకిళ్లు)

సాయం 5.55 నుండి రాత్రి 10.40 వరకు

హైదరాబాద్ - (బి)

283 మీ (1060 కిలోసైకిళ్లు)

మధ్యాహ్నం: 2.00 బాపూరావ్ జోషి: హార్మోనియం: 2.10 జ. వా: 2.20 బాపూరావ్ జోషి: హార్మోనియం. 2.30 స్త్రీల కార్యక్రమము (హిందీ): 3.00 ప్రసార సమాప్తి.

సాయం: 8.00 మరాఠీ శ్రోతలకు: 8.30 బాపూరావ్ జోషి: హార్మోనియం. 9.00 చిత్రవీణ: 9.10 జ. వా: 9.30 ఉర్దూ కార్యక్రమం: 10.00 జనగణమన - ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)

411.3 మీ. (1420 కిలోసైకిళ్లు)

ఉదయం: 6.57 వందేమాతరం, మంగళ ధ్వని: 7.00 తె. వా. 7.10 సంగీతపాఠం: 7.30 సిక్కిట్ కుంజాబి. వెంకట్రామన్ పిక్కిలీ. పెణువు యిగళం. 8.00 అం. వా. 8.15 ప్రసార సమాప్తి

మధ్యాహ్నం: 1.00 పాశ్చాత్య సంగీతం: 1.30 అం. వా: 1.40 హిం. వా: 1.50 తె. వా: 2.00 ప్రసార సమాప్తి.

211.3 మీ (1420 కిలోసైకిళ్లు)

సాయం 5.30 నుండి 6.05 వరకు

60.98 మీటర్లపై గూడా

సాయంత్రము 5.30 పాశ్చాత్యసంగీతం: 6.00 అం. వా: 6.05 ప్రాంతీయ తెలుగు గీత: 6.30 స్వాతంత్ర్యోద్యమ: 7.00 తె. వా: 7.05 సంగీత సుధారి: 7.30 చిత్రగానం: 8.00 మయూరం: 8.30 రేడియో న్యూస్‌రీల్: 8.45 విరామ సంగీతం. 9.50 ఈరోజు పార్లమెంటు: 9.00 అం. వా 9.15 ఢిల్లినుండి రిలే 9.30 వాద్యసంగీతం: 10.30 అం. వా: 10.35 వాతావరణ సూచన జనగణమన ప్రసార సమాప్తి.

కేరళలో

భూమి పంపకాలను పునఃపరిశీలించాలి

కేరళ కమ్యూనిస్టు సమితి డిమాండ్

తిరువనంతపురం, మార్చి 8

ఐక్యసంఘటన ప్రభుత్వం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా మార్చి 6 న సంపకటం చేయబడ్డ 1975 చట్టాలతోసహా అన్ని భూమి పంపకాలను పునఃపరిశీలించాల్సిందని, భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్రకార్యదర్శి వర్గ సభ్యులు శ్రీ పి. అచ్యుతమేనన్ నేడు డిమాండ్ చేశారు.

తాజాగా ఈవిషయాన్ని మరలా పరిశీలించి నందువల్ల ఈ పథకం మొత్తంగా నిరర్థకమైన వాసుమాత్రమేప్రయోజనంపొందేందుకు అవకాశం ఏర్పడుతుందని ఆయనచెప్పారు

ఇటీవలివరకూ రాష్ట్రకౌన్సిల్ కార్యదర్శిగాఉన్న శ్రీ మీనన్, ఇటీవల జరిగిన రాష్ట్రకౌన్సిల్ సమావేశం రూపొందించిన రాజకీయ తీర్మానాన్ని వివరిస్తూ పై విషయం చెప్పారు.

భూమి పంపకం విషయంలో 7 పార్టీల సంయుక్త కమిటీ నిర్ణయాలను ఐక్య సంఘటన ప్రభుత్వం ధిక్కరించిందని రాష్ట్ర కౌన్సిల్ విమర్శించింది

ఈ విషయాన్ని పరిశీలించేందుకై తాలూకా స్థాయిలోనూ అఖిలపక్ష కమిటీలు ఏర్పరచాలని డిమాండ్ చేసింది.

ప్రస్తుతం చేసిన భూమిపంపకా లన్నిటిని పునఃపరిశీలించాల్సి ఉన్నది. అలా పునఃపరిశీలన జరిపిన అనంతరం ఇప్పుడు భూమి పంపకాలు పొందిన వారంతా నిజంగానే భూమిలేనివారు అయినట్లయితే అప్పుడు ఆ పంపకాలను ధృవీకరించ వచ్చును.

ఐక్యసంఘటన ప్రభుత్వం మొదటి సంవత్సర పరిపాలనకాలంలో చాలా మంచి పనులను చేసిందనీ, కాని దురదృష్టవశాత్తూ ఐక్య సంఘటనలోని వివిధ భాగస్వామ్య పక్షాలవారి మధ్య, కనీస ప్రజాభీష్టాలను పలవంతంగా అమలుపర్చేయి కనబడనంతగా ఐక్యత లేకపోయిందనీ, దానిమూలంగా పూర్తిగా అమలు ఎర్పటం కార్యం కాలేకపోయిందని తీర్మానంలో పేర్కొంది. భూమి పంపిణీలోనేగాక కార్మికయూనియన్ రంగంలోనూ ఈ విభేదాలు బయటపడ్డాయనీ, తీర్మానం తెలిపింది.

కార్మిక సంఘాల విషయంలో సంఘాల కార్యకలాపాలను విరోధించే చట్టాలను చేసే బదులుగా, ఈ ప్రభుత్వం కార్మికసంఘాలను దీర్ఘకాలం అమలు పరుస్తున్నదని తీర్మానం పేర్కొంది.

బి య్యం దొంగ రవాణా

సీతానగరం చెక్ పోస్టువద్ద లారీ స్వాధీనం

విజయవాడ, మార్చి 9

ఈ నెల 6వ తేదీ రాత్రి పశ్చిమగోదావరి జిల్లా నుండి గుంటూరు జిల్లాకు గడ్డిలారీలో దొంగతనంగా చేరవేస్తున్న 15 బస్తాలధాన్యం 5 బస్తాల బియ్యాన్ని ఇక్కడి సీతానగరం చెక్ పోస్టువద్ద డిప్యూటీ తహశీల్దార్ శ్రీ టి. పూర్ణచంద్రరావు సోదా చేసి పట్టుకున్నారు.

వర్తకుల్ని, లారీ డ్రైవర్‌ను అరెస్టు చేశారు. వర్తకులతో సహా లారీని కూడా స్వాధీనం చేసుకున్నారు. గుంటూరు మేజిస్ట్రేట్ కోర్టులో కేసు నమోదుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.

ఏప్రిల్ 5 న నిరసన సమ్మె

హైదరాబాదు డివిజన్ యల్. ఐ. సి. ఉద్యోగుల సంఘ నిర్ణయం

హైదరాబాద్, మార్చి 9

ఎల్. ఐ. సి. ఉద్యోగులను భారతీకరించకుండా మేనేజిమెంటు ఎలక్ట్రిక్ కంప్యూటర్లను ప్రవేశపెడుతున్నందుకు వెరనస్కేళ్ళు నని ఎరిస్థితులు మెడ గుచ్చరిచే విషయంలో వ్యతిరేక వైఖరి అవలంబిస్తున్నందుకు నిరసనగా ఏప్రిల్ 5 న ఒకరోజు నిరసన సమ్మె చెయ్యాలని హైదరాబాదు డివిజన్ ఉద్యోగుల సంఘం వార్షిక మహాసభ నిర్ణయించింది. మార్చి 6 7 తేదీలలో ఈసభ జరిగింది.

నిరవధిక సమ్మె జరగకుండా వివిధ సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలనే దృష్టిలో మేనేజిమెంటుకు హెచ్చరికగా పై నిరసన సమ్మెకు పిలుపు యివ్వాలని నిర్ణయించింది. యల్. ఐ. సి. మేనేజిమెంటు ఉద్యోగుల సమస్యలపట్ల అనుసరిస్తున్న మొండి వైఖరికి నిరవధిక సమ్మె చేయడం మినహా ప్రత్యామ్నాయం లేదని సమావేశం అభిప్రాయపడినట్లుంది.

అఖిలభారత యల్. ఐ. సి. ఉద్యోగులసంఘ సంయుక్త కార్యదర్శి శ్రీ సువల్ బాత్రా, దక్షిణమండల సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ యస్. యమ్. సుందరం యిజమానుల మొండి వైఖరిని వివరించారు.

ఇటీవల కంప్యూటర్లపైన పని చేసే పద్ధతి హెచ్చరపడిందనీ, బొంబాయిలో సుమారు లక్ష పాలసీలను కంప్యూటర్లపైనే తయారుచెయ్యడం జరిగిందనీ తెలియజేశారు. మేనేజిమెంటు అనుసరిస్తున్న మొండి వైఖరికి నిరసనగా ఉద్యోగులంతా వ్రత్యక్ష చర్యకు సిద్ధంగావర్చిన రమణా ఆవన్నమైందని తెలియజేశారు.

ఎల్. ఐ. సి. లో కంప్యూటర్లను ప్రవేశపెట్టేందుకు ఎంతమంది యీ బస్సుల్లో ప్రయాణిస్తారో కూడా మంచిగా తెల్సుకోవాల్సి వుంటుంది ఈ విషయమై తగినంత డబ్బు చెల్లించినవారికి మాత్రమే తిరుగు ప్రయాణానికు బస్సులు యేర్పాటు చేయబడతాయి!

నల్లగొండజిల్లా నుండి చద్దిమూటలూ, రొట్టెలతో తరలివస్తున్న కూలిదండు

నల్లగొండజిల్లానుండి కూలిదండు యాత్రలో పాల్గొనుటకు గ్రామ గ్రామాన వ్యవసాయ కార్మికులు భారీ ఎత్తున కదలి రానున్నారని, తమతోపాటు చద్దిమూటలు, రొట్టెలుతీసుకొని బయలుదేరి వస్తున్నారని వార్తలు అందుతున్నాయి.

మునుగోడు, చౌటుప్పల్ ప్రాంతం నుండి వచ్చే కూలిదండు 13వ తేదీ సాయంకాలం 4 గంటలకు చౌటుప్పల్ చేరుకొంటుంది. రామన్నపేట, భువనగిరి తాలూకాలనుండి తరలివచ్చే కూలిదండులు భువనగిరి కేంద్రానికి చేరుకుంటాయి.

దేవరకొండతాలూకా ప్రాంతంనుండి వచ్చే దండులు చూల్ కేంద్రానికి చేరుకుంటాయి పై దళాలన్నీ ప్రత్యేకబస్సుల్లో హైదరాబాదు చేరుకుంటాయి

సూర్యాపేట, నాగార్జునసాగర్, మిర్యాలగూడ తాలూకాల నుండి వచ్చే కూలిదండులు వారి వారి ప్రత్యేక యేర్పాట్లతో 13 వ తేదీ సాయంకాలానికి హైదరాబాదు చేరుకుంటాయి.

ఆలేరు, భువనగిరి ప్రాంతాల నుండి రైళ్ళపైకూడా కొందరు యీ మహాయాత్రలో పాల్గొనుటకు బయలుదేరుతున్నారు.

భువనగిరి, చౌటుప్పల్ చూల్ కేంద్రాలకు ఉచ్చిక్క కేంద్రాలకు రెండేసి బస్సుల చొప్పున యేర్పాటుచేయడం జరుగుతున్నది. ఈ బస్సులో ఆర్. టి. సి బస్సు చార్టీలు మాత్రము వసూలు చేయబడతాయని యాత్రా నిర్వాహకులు తెలియజేస్తున్నారు.

జానకమ్మపట్టణ విద్యార్థి సంఘం ఇందుకుగాను ఈ దళాలు హైదరాబాదు 13 వ తారీఖు రాత్రికిచేరుకుంటాయి.

నల్లగొండజిల్లా వాలంటీర్లకు హైదరాబాదులో నరేమ్ నగర్ వసతి ఏర్పాటు చేయబడుతుంది

30 మైళ్ళు పాదయాత్ర

నడికుడి స్టేషనుండి బయలుదేరే కూలిదండు యాత్రాదళాలు, పంగళపల్లి, తంగుపర్తి కటంగూరు, బతికేపాలెం చిట్యాల, నర్కట్టపల్లి, గుండ్రపల్లి, నంటంగి, తవర గ్రామాలలో దాదాపు 50 వేల మంది జనాభాగల ప్రాంతంలో కూలిదండు ప్రచారాన్ని ప్రచారం సాగిస్తూ 30 మైళ్ళు నడచి హైదరాబాదు చేరుకుంటాయి.

నల్లగొండ జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి ప్రకటన

నల్లగొండజిల్లాలో కూలిదండు యాత్ర సన్నాహాల గురించి జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ అచ్చల్ల రామచంద్రారెడ్డి ఇలా ప్రకటిస్తున్నారు:

భువనగిరి, రామన్నపేట నల్లగొండ, దేవరకొండ, తాలూకా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శులు కూలిదండుతో హైదరాబాదుకు ఎందరెందరు రానున్నారో, వారి వివరాలు సేకరించారని జిల్లానుండి ప్రత్యేక బస్సులు పై తాలూకాల వారికి యేర్పాటు చేయబడుతున్నవి కాగా అయా తాలూకాల కార్యదర్శులు ప్రత్యేక బస్సులపై వచ్చేవారి వద్దనుండి నగం చార్జీ వసూలు చేసి హైదరాబాదు రాష్ట్రపార్టీ ఆఫీసుకు యీ నెల 14 తారీఖులోపు తెలియజేయాలి.

పై నాలుగుతాలూకాలనుండి 14వ తారీఖు లోపు ఎందరెందరు వస్తున్నారో - తెలియజేస్తే బస్సుల్లు చేసేందుకు వీలుపుంటుంది.

ఒక్కొక్క బస్సులో 51 మంది చొప్పున ప్రయాణం చేయవచ్చును. ఒక్కొక్క బస్సులో వెళ్ళే దళానికి ఒక కమాండర్, డిప్యూటీ కమాండర్లను ఎన్నుకోవాల్సి వుంటుంది.

ఈ బస్సుల్లో ప్రయాణంచేసే - తిరిగి హైదరాబాదునుండి తమ తమ ప్రాంతాలకు వచ్చేందుకు ఎంతమంది యీ బస్సుల్లో ప్రయాణిస్తారో కూడా ముందుగా తెల్సుకోవాల్సి వుంటుంది ఈ విషయమై తగినంత డబ్బు చెల్లించినవారికి మాత్రమే తిరుగు ప్రయాణానికు బస్సులు యేర్పాటు చేయబడతాయి!

నల్లగొండజిల్లా నుండి చద్దిమూటలూ, రొట్టెలతో తరలివస్తున్న కూలిదండు

నల్లగొండజిల్లానుండి కూలిదండు యాత్రలో పాల్గొనుటకు గ్రామ గ్రామాన వ్యవసాయ కార్మికులు భారీ ఎత్తున కదలి రానున్నారని, తమతోపాటు చద్దిమూటలు, రొట్టెలుతీసుకొని బయలుదేరి వస్తున్నారని వార్తలు అందుతున్నాయి.

మునుగోడు, చౌటుప్పల్ ప్రాంతం నుండి వచ్చే కూలిదండు 13వ తేదీ సాయంకాలం 4 గంటలకు చౌటుప్పల్ చేరుకొంటుంది. రామన్నపేట, భువనగిరి తాలూకాలనుండి తరలివచ్చే కూలిదండులు భువనగిరి కేంద్రానికి చేరుకుంటాయి.

దేవరకొండతాలూకా ప్రాంతంనుండి వచ్చే దండులు చూల్ కేంద్రానికి చేరుకుంటాయి పై దళాలన్నీ ప్రత్యేకబస్సుల్లో హైదరాబాదు చేరుకుంటాయి

సూర్యాపేట, నాగార్జునసాగర్, మిర్యాలగూడ తాలూకాల నుండి వచ్చే కూలిదండులు వారి వారి ప్రత్యేక యేర్పాట్లతో 13 వ తేదీ సాయంకాలానికి హైదరాబాదు చేరుకుంటాయి.

ఆలేరు, భువనగిరి ప్రాంతాల నుండి రైళ్ళపైకూడా కొందరు యీ మహాయాత్రలో పాల్గొనుటకు బయలుదేరుతున్నారు.

భువనగిరి, చౌటుప్పల్ చూల్ కేంద్రాలకు ఉచ్చిక్క కేంద్రానికి రెండేసి బస్సుల చొప్పున యేర్పాటుచేయడం జరుగుతున్నది. ఈ బస్సులో ఆర్. టి. సి బస్సు చార్జీలు మాత్రము వసూలు చేయబడతాయని యాత్రా నిర్వాహకులు తెలియజేస్తున్నారు.

జానకమ్మపట్టణ విద్యార్థి సంఘం ఇందుకుగాను ఈ దళాలు హైదరాబాదు 13 వ తారీఖు రాత్రికిచేరుకుంటాయి.

నల్లగొండజిల్లా వాలంటీర్లకు హైదరాబాదులో నరేమ్ నగర్ వసతి ఏర్పాటు చేయబడుతుంది

30 మైళ్ళు పాదయాత్ర

నడికుడి స్టేషనుండి బయలుదేరే కూలిదండు యాత్రాదళాలు, పంగళపల్లి, తంగుపర్తి కటంగూరు, బతికేపాలెం చిట్యాల, నర్కట్టపల్లి, గుండ్రపల్లి, నంటంగి, తవర గ్రామాలలో దాదాపు 50 వేల మంది జనాభాగల ప్రాంతంలో కూలిదండు ప్రచారాన్ని ప్రచారం సాగిస్తూ 30 మైళ్ళు నడచి హైదరాబాదు చేరుకుంటాయి.

నల్లగొండ జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి ప్రకటన

నల్లగొండజిల్లాలో కూలిదండు యాత్ర సన్నాహాల గురించి జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ అచ్చల్ల రామచంద్రారెడ్డి ఇలా ప్రకటిస్తున్నారు:

భువనగిరి, రామన్నపేట నల్లగొండ, దేవరకొండ, తాలూకా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శులు కూలిదండుతో హైదరాబాదుకు ఎందరెందరు రానున్నారో, వారి వివరాలు సేకరించారని జిల్లానుండి ప్రత్యేక బస్సులు పై తాలూకాల వారికి యేర్పాటు చేయబడుతున్నవి కాగా అయా తాలూకాల కార్యదర్శులు ప్రత్యేక బస్సులపై వచ్చేవారి వద్దనుండి నగం చార్జీ వసూలు చేసి హైదరాబాదు రాష్ట్రపార్టీ ఆఫీసుకు యీ నెల 14 తారీఖులోపు తెలియజేయాలి.

పై నాలుగుతాలూకాలనుండి 14వ తారీఖు లోపు ఎందరెందరు వస్తున్నారో - తెలియజేస్తే బస్సుల్లు చేసేందుకు వీలుపుంటుంది.

ఒక్కొక్క బస్సులో 51 మంది చొప్పున ప్రయాణం చేయవచ్చును. ఒక్కొక్క బస్సులో వెళ్ళే దళానికి ఒక కమాండర్, డిప్యూటీ కమాండర్లను ఎన్నుకోవాల్సి వుంటుంది.

ఈ బస్సుల్లో ప్రయాణంచేసే - తిరిగి హైదరాబాదునుండి తమ తమ ప్రాంతాలకు

బందరు రిక్షా పరివారి సమ్మె

ఏ. పి. టి. యు. సి. అధ్యక్షుని సంఘీభావ ప్రకటన

హైదరాబాదు, మార్చి 9

ఆం. ప్ర. ప్రే. యూ. కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కోళ్ళపల్లి యీ దిగువ ప్రకటన చేశారు.

బందరు రిక్షా కార్మికులు, యజమానుల అడ్డాల పెంపకానికి వ్యతిరేకంగా వీరోచితంగా పోరాడుతున్నారు. ధరలు విపరీతంగా పెరుగుతున్న యీ దశలో రిక్షా అద్దెలు తగ్గించడానికి యజమాని పెంపకమాటం చాలా అక్రమం. ఈ అక్రమానికి వ్యతిరేకంగా పోరాడుతున్న బందరు కార్మికులను, వారి పోరాటాన్ని జిలపడుతున్న యితరపరిశ్రమలలోని కార్మికులను అభినందిస్తున్నాను.

ఈ కార్మికులు సాగిస్తున్న యీ పోరాటం చాలా న్యాయమైనదిగా తోచుతుంది. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని పరిష్కరించాలని. అలా చేయని యెడల ప్రభుత్వం, ప్రజల యెడల కార్మికుల యెడల తన విధిని నిర్లక్ష్యం చేయడమే అవుతుందనీ. రాష్ట్రాన ప్రజలలో అశాంతిని రెచ్చగొట్టడంలో ప్రభుత్వమే బాధ్యత వహించవలసి వస్తుందనీ హెచ్చరిస్తున్నాను. రాష్ట్రంలోని కార్మికసంఘాలన్నీ యీ పోరాటాన్ని జిలపర్చవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

చైనా రాయబార కార్యాలయంచే పోలీసు అపహరణ

రాజ్యసభలో చర్చ

న్యూఢిల్లి, మార్చి 8

గత బుధవారం యూనిఫారమ్‌లోఉన్న పోలీసును ఢిల్లీలోని చైనా రాయబార కార్యాలయంవారు నిర్బంధించిన విషయం నేడు రాజ్యసభలో వచ్చింది.

వజపుపు అధికార, ప్రతిపక్ష సభ్యులు చైనా రాయబార కార్యాలయాధికారులు తమపై విరవనను వ్యక్తపరిచారు

ఒక సభ్యుడుమాత్రం లోగడే ఎప్పుడో చైనాతో రాయబార సంబంధాల తెగతెంపులు చేసుకొని ఉండాల్సిందని అన్నాడు.

దానిపై కమ్యూనిస్టుసభ్యులు శ్రీ భూపేష్ గుప్తా మాట్లాడుతూ, ఇలాంటి చిన్నసంఘటనలకు కూడా రాయబార సంబంధాల తెగతెంపుల విషయం ఆలోచించవలసిందైతే దానిలో ఏవోవుందని ప్రచండం అనుమానిస్తుందని అన్నాడు.

పోలీసులను నిర్బంధించినవారి పేర సంతకాలు చేయించుకొనడము చైనా రాయబార ఉద్యోగుల ఉద్యోగం కాదు. ఎరిస్థితుల మూలంగా ఆ విధంగా జరిగింది నీమారి క్రమణ గుదరగోళ పరిచింది. అయితే ఎదుర్కొనడానికి అసలు నీమారుక్రమణ ఎలా చేయాలో కూడా తెలియదు అన్నాడు శ్రీ గుప్తా.

శ్రీ వాజపేయి సమాధానమిస్తూ మంత్రి శ్రీ కుక్లా ఈ సంఘటనపై తగు దర్యాప్తు జరుపబడిన అనంతరమే తాను ప్రకటన చేశానని అన్నారు.

మంత్రి తన ప్రకటనలో ఆ రోజున ఇద్దరు పోలీసులు యూనిఫారంలో దగ్గర దారికదాలు చైనా రాయబార కార్యాలయం ఆవరణలోకి ఒక గేటుగుండా ప్రవేశించి మెయిన్ గేటుగుండా వెడుతున్నారు. ఆ సందర్భంగా ఒక చొక్కాను పోలీసును వెనక్కు పిలవగా ఒకపోలీసు వెనుకకు మరలాడు. అప్పుడు చొక్కాన్లు ఆ పోలీసును బలవంతంగా ఎట్టుకొని బంధించారు. అనంతరం రాయబార ఉద్యోగులుకూడా ఆ పోలీసును బంధించి ఉంచారు.

భారత విదేశాంగశాఖ కలగచేసుకొనేంత వరకూ ఆ పోలీసు చైనా కార్యాలయంలోనే నిర్బంధింపబడ్డాడు.

తాను రాయబార ఆవరణలోనికి ప్రవేశించాను అని అంగీకరిస్తూ ఒక పత్రంపై సంతకం పెట్టాల్సిందిగా వారతన్ని నిర్బంధపెట్టారు అని మంత్రి తెలిపారు.

ఉగాండాలోని 200 మందికి బహిష్కరణ ఉత్తరువులు

కాంపాలా, మార్చి 9

బ్రిటిష్, భారత పాస్ పోర్టుకలిగి ఉన్న 200 మంది ఆసియన్లను 30 రోజుల్లో తమ దేశం విడిచి వెళ్ళవలసిందిగా ఉగాండా ప్రభుత్వం ఉత్తరువులు చేసింది.

పెట్టిన పరిమితంగా రిజిస్టెంటులు, తమకు కష్టాలను ఎదుర్కొనడానికి వీలుగా ఉద్యోగులంతా నిరవధిక సమ్మెకు సిద్ధం కావాలని అఖిలభారత ఉద్యోగుల కౌన్సిల్ నిర్ణయించినట్లు తెలియజేశారు. మేనేజిమెంటుకు హెచ్చరికగా తొలివిత కార్యక్రమం ప్రకారం ఏప్రిల్ 5 న 40000 మంది ఉద్యోగులు దేశవ్యాపితంగా సమ్మె చేస్తారని తెలియజేశారు.

నూతన కాట్యవర్గానికి యీ క్రింది వారు ఎన్నికయ్యారు. అధ్యక్షులు శ్రీయుత కారోకేర్కార్, ఉపాధ్యక్షులు శ్రీ డి. వి. రమణ ఎదాన కార్యదర్శి శ్రీ డి. ఆర్. కె రెడ్డి సంయుక్త కార్యదర్శి శ్రీ యస్. నరసింహారావు, కోశాధికారి శ్రీ డి. రంగారావు.

ఉపాధ్యాయుల ఆందోళనలే విద్యార్థుల అశాంతికి కారణాలట!

ముఖ్యమంత్రి సిద్ధాంతం

హైదరాబాదు, మార్చి 9

ఉపాధ్యాయుల ఆందోళనలే విద్యార్థుల ఆందోళనలకు, అశాంతికి కారణమని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ శెలవిచ్చారు.

విద్యార్థుల అశాంతి - కారణాలు తన్ని వారతోపాయాలు అనే విషయంపై ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థుల యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన ఒక సదస్సులో మాట్లాడుతూ ఆయన పై విధంగా తెలిపారు

ఉపాధ్యాయుల సమస్యలతో ఎట్టి సంబంధము పెట్టుకోవద్దని ఆయన విద్యార్థులకు విన్నవించాడు.

అంతేకాదు విద్యార్థుల విషయాల్లోకి ఏ రాజకీయ వ్యక్తిగానీ మరెవర్నిగాని కలుగచేసుకోవటానికి అనుమతింద కూడదని కూడా ఆయన విద్యార్థులకు బోధించాడు.

విద్యార్థుల విషయంలో రాజకీయ వేత్తలు కలుగచేసుకోకూడదని కోరుతూ సదస్సొక తీర్మానం చేసింది.

మరొక తీర్మానంలో ముఖ్య మంత్రి సలహాపై, ఏ సమస్యా పరిష్కారానికైనా దౌర్జన్య విధానాలను చేపట్టరాదని తీర్మానాన్ని సదస్సు ఆమోదించింది.

మోటారు బండ్ల యువక చోరుడు

ఢిల్లీలో పట్టుబడ్డ వైనం

న్యూఢిల్లి, మార్చి 9

ఒక చిన్న 'మ్యాచ్‌బాక్స్'తో రాజధానిలో వరుసబెట్టి 30 వరకు మోటారుబండ్లను దొంగిలించడంగల్గిన ఒకయువచోర దళానికి చెందిన ఒక 18 ఏళ్ళ యువకుడు ఇటీవల ఢిల్లీలో పోలీసులకు చిక్కాడని నేడు పోలీసులు తెలిపారు.

నరేంద్రకుమార్ అనే 18 సంవత్సరాల యువకుడులాలజాన్‌భవన్‌లో ఒకచప్పుడుగుతుండగా ఆకస్మికం చెలువల ఉన్న ఒక రాజ్‌దూత్ మోటారు సైకిల్‌ను నడపబూనికి మాస్టర్ కీతో ప్రయత్నిస్తుండగా పట్టుబడ్డాడు.

అరయ తమ జట్టు మొత్తం 25 మోటారు కార్లను, 2 మోటారు సైకిళ్ళను ఒక స్కూటర్‌ను రాజధానిలోని వివిధ ప్రాంతాలనుండి దొంగిలించామని ఒప్పుకున్నారు.

ఆ జట్టులోని మరి నలుగురు (19 ఏళ్ళ లోపు) యువకులనుగూర్చి అన్వేషిస్తున్నారు.

కూలిదండు

(2 వ పేజీ తరువాయి)

వర్గంలో అమితోత్సాహం పెల్లుబుకుతూంది. గ్రామసీమల్లో ఎవరినోటవిన్నా కూలిదండు గురించే మాటాడుకున్నారు. వ్యవసాయకూలీ కార్యకర్తలు తాము వూహించిన దానికన్నా మిన్నగా కూలిదండుకు ప్రజానీకాన్ని సమీకరించవన్నదే ధీమాతో పని చేస్తున్నారు. యీరోజు తాలూకా అంతటా స్థానిక కూలిదండులు గ్రామాలలో ప్రచారం సాగిస్తున్నాయి.

జాతీయ రహదారిపైని చౌటప్పల్ వెంటనుండి ఈ దళాలు హైదరాబాదు 18 వ తారీఖు రాత్రికిచేరుకుంటాయి.

నల్లగొండజిల్లా వాలంటీర్లకు హైదరాబాదులో నరేమ్ నగర్ వసతి ఏర్పాటు చేయబడుతుంది

30 మైళ్ళు పాదయాత్ర

నడికుడి స్టేషనుండి బయలుదేరే కూలిదండు యాత్రాదళాలు, పంగళపల్లి, తంగుపర్తి కటంగూరు, బతికేపాలెం చిట్యాల, నర్కట్టపల్లి, గుండ్రపల్లి, నంటంగి, తవర గ్రామాలలో దాదాపు 50 వేల మంది జనాభాగల ప్రాంతంలో కూలిదండు ప్రచారాన్ని ప్రచారం సాగిస్తూ 30 మైళ్ళు నడచి హైదరాబాదు చేరుకుంటాయి.

నల్లగొండ జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి ప్రకటన

నల్లగొండజిల్లాలో కూలిదండు యాత్ర సన్నాహాల గురించి జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ అచ్చల్ల రామచంద్రారెడ్డి ఇలా ప్రకటిస్తున్నారు:

భువనగిరి, రామన్నపేట నల్లగొండ, దేవరకొండ, తాలూకా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శులు కూలిదండుతో హైదరాబాదుకు ఎందరెందరు రానున్నారో, వారి వివరాలు సేకరించారని జిల్లానుండి ప్రత్యేక బస్సులు పై తాలూకాల వారికి యేర్పాటు చేయబడుతున్నవి కాగా అయా తాలూకాల కార్యదర్శులు ప్రత్యేక బస్సులపై వచ్చేవారి వద్దనుండి నగం చార్జీ వసూలు చేసి హైదరాబాదు రాష్ట్రపార్టీ ఆఫీసుకు యీ నెల 14 తారీఖులోపు తెలియజేయాలి.

పై నాలుగుతాలూకాలనుండి 14వ తారీఖు లోపు ఎందరెందరు వస్తున్నారో - తెలియజేస్తే బస్సుల్లు చేసేందుకు వీలుపుంటుంది.

ఒక్కొక్క బస్సులో 51 మంది చొప్పున ప్రయాణం చేయవచ్చును. ఒక్కొక్క బస్సులో వెళ్ళే దళానికి ఒక కమాండర్, డిప్యూటీ కమాండర్లను ఎన్నుకోవాల్సి వుంటుంది.

ఈ బస్సుల్లో ప్రయాణంచేసే - తిరిగి హైదరాబాదునుండి తమ తమ ప్రాంతాలకు

సూర్యాపేటలో

పేదప్రజల పాకల పీకివేత నోటీసులు

ఉపసంహరించుకోవాలని పురప్రముఖుల డిమాండ్

సూర్యాపేట, మార్చి 9

సూర్యాపేటలోని ప్రభుత్వ భూమిలో మూడవసారి నిర్మించబడిన లాల్‌బహదూర్ శాస్త్రి నగర్‌ను ఈనెల 15 లోగా ఖాళీ చేయవలసిందిగా తహసిల్దార్ ఇచ్చిన ఉత్తర్వులను నిరసిస్తూ మాకీ కావన సభ్యుడు ధర